జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 48 | హైదరాబాద్, డిసెంబరు 08 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00




# రైతుల ఆందోళన విరమణ..?

## నేడు తుది నిర్ణయం

## ప్రకటించనున్న రైతు సంఘాల ఐక్యవేదిక!

ఢిల్లీ: పండించే ప్రతి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాల్సిందేనని యునైటెడ్ కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది. సాగు చట్టాలు రద్దు చేసినా, తమ ఉద్యమం ఆగదని రైతు సంఘాలు స్పష్టం చేశాయి. కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళనను ఉపసంహరించుకోవడానికి సంయుక్త కిసాన్ మోర్చాకు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించి బుధవారం తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా రైతు సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వక ముసాయిదాను సంయుక్త కిసాన్ మోర్చా ఐదుగురు సభ్యుల కమిటీకి పంపింది. కేంద్రం ముసాయిదా ప్రతిపాదనపై చర్చించేందుకు రైతు సంఘం మంగళవారం సింగు సరిహద్దులో తమ అగ్రనేతల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. యునైటెడ్ కిసాన్ మోర్చా, కేంద్ర ప్రభుత్వం మధ్య మంగళవారం సమావేశం జరిగింది. యునైటెడ్ కిసాన్ మోర్చాకు చెందిన యుధ్వీర్ సింగ్ ఈ సమావేశం గురించి మాట్లాడు తూ, ప్రభుత్వం నుంచి ప్రతిపాదన వచ్చింది. చాలా గంటల పాటు చర్చ జరిగింది. దీనిపై సహచరులు సూచనలు చేశారని తెలిపారు. మరింత కూలంకషంగా స్పష్టత అవసరం, ఆ పాయింట్లు మళ్లీ ప్రభుత్వానికి పంపుతా మన్నారు. రేపటిలోగా సమాధానం రావచ్చని సింగ్ తెలిపారు. (మిగతా 2లో..)

## 'రెడ్ క్యాప్‌లు' యూపీకి ...

# రెడ్అలర్ట్... !

## సమాజ్‌వాదీపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు



గోరఖ్‌పూర్: "నవ భారతదేశ నిర్మాణ సంకల్పంలో అసాధ్యమైనది ఏదీ లేదనేదానికి గోరఖ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం రుజువు" అని ప్రధాని మోడీ అన్నారు, ప్రతిపక్షాలు ఈ ప్రాంతంలో అభివృద్ధిని విస్మరించాయని ఆరోపించారు. ఒక సమన్వయం కలిగివుండు తీసుకొని సమాజ్‌వాదీ పార్టీ, 'రెడ్ క్యాప్‌లు' రెడ్ అలర్ట్ అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి అవి ప్రమాదానికి ఘంటికలు లాంటివి. ప్రజల బాధలు.. సమస్యలతో వారికి ఎటువంటి సంబంధం లేదు. స్కామ్‌లకు, తమ ఖజానా నింపుకోవడానికి, ఆక్రమణలకు, మాఫియాకు స్వేచ్ఛను అందించడానికి 'రెడ్ క్యాప్స్' అధికారాన్ని కోరుకుంటోందని ప్రధాని మోడీ ఆరోపించారు. ఎర్ర టోపీలు పెట్టుకున్న వాళ్లు ఉత్తరప్రదేశ్‌ను ముంచారు.. ప్రజా సేవ కాకుండా వాళ్ల దృష్టంతా అధికారం మీదే ఉంటుంది అంటూ సమాజ్‌వాదీపార్టీపై విరుచుకుపడ్డారు ప్రధాని మోడీ. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సొంతగడ్డ అయిన తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో రూ. 10,000 కోట్ల విలువైన మూడు మెగా ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ప్రారంభించారు. 8,603 కోట్ల విలువైన ఎరువుల కర్మాగారం, రూ. 1,011 కోట్లతో నిర్మించిన ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌కి చెందిన హైటెక్ ల్యాబ్ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. గతంలో తూర్పు ఉత్తరప్రదేశ్‌లో మాఫియా రాజ్యమేలేదని, బిజెపి అధికారంలోకి వచ్చాక వాళ్లంతా జైలులో ఉన్నారని అన్నారు. (మిగతా 2లో..)



# శ్రీకాకుళం జిల్లాలో ఒమైక్రాన్ కలకలం?

శ్రీకాకుళం: ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వేరియంట్ ఒమైక్రాన్ రాష్ట్రంలో ప్రవేశించిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో ఒమైక్రాన్ కలకలం రేపింది. సంతబొమ్మాలి మండలం ఉమిలాడలో లండన్ నుంచి వచ్చిన ఓ వ్యక్తిలో లక్షణాలు బయపడ్డాయి. అయితే జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్ధారించలేదు. గత నెల 23న లండన్ నుంచి గ్రామానికి ఆ వ్యక్తి వచ్చాడు. బాధితుడిని శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి నుంచి నమూనాలను సేకరించి పరీక్షల కోసం పంపారు. అయితే అధికారులు దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. గ్రామంలో ముందు జాగ్రత చర్యగా శానిటేషన్ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలన్నారు.



## పాఠశాలల మూసివేత పుకార్లు నమ్మొద్దు: మంత్రి సబితా

హైదరాబాద్: పాఠశాలల మూసివేత పుకార్లు నమ్మొద్దని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పాఠశాలల్లో కరోనా నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్కూళ్లలో ప్రస్తుతం కరోనా ప్రభావం చాలా తక్కువగా ఉందన్నారు. ఇప్పటికే విద్యార్థులు రెండేళ్ల చదువును కోల్పోయారని గుర్తుచేశారు. పాఠశాలల్లో సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.
(మిగతా 2లో..)

# తలైవాతో చిన్నమ్మ భేటీ ..

## తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్..



చెన్నై, ఎత్తులకు.. పై ఎత్తులు ఎక్కడైనా సాధారణం.. కానీ తమిళనాట అంతకు మించిన ట్విస్టులు ఉంటాయి. తాజాగా ఎడిఎంకెలో జరుగుతున్న పరిణామాలు కూడా తమిళనాడులో కాక రేపుతున్నాయి. దివంగత జయలలిత హయాంలో ఎడిఎంకె తరఫున అన్నీ తానై వ్యవహరించిన చిన్నమ్మ శశికళ జయ మరణానంతర పరిణామాలతో పార్టీకి దూరం కావాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు మళ్లీ పార్టీ కైవసం కోసం ముమ్మర ప్రయత్నాల్లో ఉన్నారు. అందుకు ప్రస్తుత పరిణామాలు చిన్నమ్మకు ప్రతికూలంగా ఉన్నా తన ప్రయత్నాలను మాత్రం కొనసాగిస్తున్నారు.. తాజాగా తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్?తో శశికళ భేటి తమిళ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. పోయెస్ గార్డెన్‌లోని రజినీ నివాసానికి వెళ్లిన శశికళ 40 నిముషాల పాటు ఆయనతో భేటీ అయ్యారు. కాసేపటికి రజనీకాంత్?ను ఎందుకు కలిశారో ప్రకటన విడుదల చేశారు. "రజినీ ఇటీవల అనారోగ్యంతో బాధపడ్డారు. పరామర్శ కోసం మాత్రమే ఇంటికి వెళ్లాను. ఎలాంటి రాజకీయ కోణం లేదు" అని ప్రకటనలో పేర్కొన్నారు. కానీ ఉద్దేశం అది కాదని.. అసలు వ్యూహం వేరే ఉందని వార్తలు వస్తున్నాయి. అనారోగ్యంతో బాధపడుతున్న తలైవాను సీఎం స్టాలిన్ నేరుగా వెళ్లి పరామర్శించారు. ఎడిఎంకె నుంచి ముఖ్య నేతలు ఎవరూ పరామర్శించలేదు. ఇక ఎడిఎంకె భవిష్యత్ నాయకురాలిని నేనే అని పదే పదే చెప్పుకొంటోంది చిన్నమ్మ. ప్రయత్నాలు కూడా అదే స్థాయిలో చేస్తోంది కూడా. రజినీతో భేటీకి సంబంధించిన ప్రకటనలో శశికళ తాను అన్నాడిఎంకే చీఫ్?గా ప్రకటించుకోవడం చర్చించాల్సిన అంశమే..

## కేసీఆర్ బచావో... కిషన్‌రెడ్డి



ఢిల్లీ: ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్రం ప్రభుత్వ వైఖరిపై కేంద్ర పర్యాటక శాఖా మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ధాన్యం విషయంలో కిసాన్ బచావో అన్నట్టుగా లేదు.. కేసీఆర్ బచావో అన్నట్లుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. హుజురాబాద్‌లో బీజేపీ గెలుపును టీఆర్ఎస్ ఓర్వలేకపోతోందన్నారు. కేంద్రంపై పథకం ప్రకారం దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లపై కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఇప్పుడు దాన్ని పెద్ద సమస్యగా సృష్టించే (మిగతా 2లో..)


Ph : 040-23233989

SNEHA MACS Ltd.

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."

E-mail : info.hyd@snehamacsltd.com Visit us : www.snehamacsltd.com

స్నేహ మాక్స్‌లో
మీ డిపాజిట్ 7 సం॥లలో
రెండింతలు @ డబుల్

దసరా పండుగ / భీమ్ దీక్షా సందర్భముగా
ప్రత్యేక ఆఫర్లు

1. మీ పుట్టిన రోజు, పెళ్ళి రోజు లాంటి శుభాకార్యక్రమాలను 7 సం॥లలో మాస్టర్ కీ టీవిలో ఉచితం ప్రసారం చేయబడును.
2. మీ వార్తను మాస్టర్ కీ టీవిలో ప్రసారం చేయబడును.

రండి... కదలిరండి...!

జై ఫూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్

సంప్రదించండి

హైదరాబాద్ 7660027682 7842106355 | పొన్నూరు 9989917763 | విజయవాడ 9000621111 | తిరుపతి 9440077239 | విశాఖపట్నం 0891-2791205 7660027696


# సాగు చట్టాల నిరసనలో మరణించిన రైతులకు ఉద్యోగం, పరిహారం కేంద్రం బాధ్యత: రాహుల్ గాంధీ



ఢిల్లీ: వ్యవసాయ చట్టాల అంశంపై మంగళవారం లోక్‌సభలో జరిగిన శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిందీశారు. ప్రధాని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తూ మరణించిన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని రాహుల్ డిమాండ్ చేశారు. మంగళవారం లోక్‌సభలో శీతాకాల సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతూ, రైతులకు వారి హక్కులు కల్పించాలని, వారికి పరిహారంతో పాటు ఉద్యోగాలు కూడా ఇవ్వాలని కోరారు. రైతులు, సాగు చట్టాల అంశంపై లోక్‌సభలో నేడు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాహుల్ గాంధీ.. అనంతరం దీనిపై ప్రసంగించారు. "ప్రధాని మోదీ తన తప్పును అంగీకరించి.. రైతులకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. రైతు చట్టాల నిరసనలో మరణించిన రైతులపై ఎటువంటి సమాచారం లేదని రాహుల్ గాంధీ కేంద్రంపై మండిపడ్డారు. రైతు ఉద్యమంలో సుమారు 700 మంది రైతులు మరణించారని, అయితే ప్రభుత్వం వద్ద ఆ డేటా లేదని ఆరోపించారు. అయితే, ఈ ఉద్యమంలో ఎంతమంది అన్నదాతలు మరణించారని నవంబరు 30న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని ప్రశ్నించగా.. అందుకు సంబంధించిన డేటా తమ వద్ద లేదని చెప్పారు. కానీ, సాగు చట్టాలపై జరిపిన పోరాటంలో దాదాపు 700 మంది ప్రాణాలు కోల్పోయారు. వారి వివరాలను సభకు అందజేస్తున్నా" అని రాహుల్ వెల్లడించారు.

# 'రెడ్ క్యాప్‌లు' యూపీకి రెడ్‌అలర్ట్ .. !

(మొదటి పేజీ తరువాయి)

గోరఖ్‌పూర్‌లో ఎయిమ్స్‌తో పాటు 30 ఏళ్ల క్రితం మూతపడ్డ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించామని మోదీ తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలు ఈ ఎరువుల ఫ్యాక్టరీని పట్టించుకోలేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధికారం లోకి వస్తూ యూపీలో తిరిగి చాలా కుంభకోణాలు జరుగుతాయని హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగి ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం.. డబుల్ స్పీడ్‌తో పనిచేస్తోందన్నారు ప్రధాని మోదీ. ఐదేళ్ల క్రితం గోరఖ్‌పూర్‌లో ఎయిమ్స్‌తో పాటు ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకి తాను శంకుస్థాపన చేశానని , ఇప్పుడు ఆ రెండు ప్రాజెక్టులు పూర్తయ్యాయని అన్నారు. గోరఖ్‌పూర్‌లో ఎయిమ్స్‌తో పాటు ఐసీఎంఆర్ సెంటర్ కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు. గోరఖ్‌పూర్ ప్రజలు గతంలో వైద్యం కోసం వారణాసి లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, కాని ఇప్పుడు వాళ్లకు ఆ కష్టాలు లేకుండా చేశామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభంతో ఉపాధి కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. ఈ కర్మాగారం రాష్ట్రంలోని చాలా మంది రైతులకు సరిపడా యూరియాను అందించడమే కాకుండా, పూర్వాంచల్‌లో స్వయం ఉపాధికి కొత్త అవకాశాలను కూడా అందిస్తుంది. యూరియా ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించడంలో గోరఖ్‌పూర్ ఎరువుల కర్మాగారం కూడా పెద్ద పాత్ర పోషిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మిస్తున్న 5 ఎరువుల ప్లాంట్లను ప్రారంభించిన తర్వాత దేశానికి అదనంగా 60 లక్షల టన్నుల యూరియా లభించనుంది. అంటే భారతదేశం వేల కోట్ల రూపాయలను విదేశాలకు పంపాల్సిన అవసరం ఉండదు, మన దేశం డబ్బు భారతదేశంలోనే ఖర్చవుతుందన్నారు. గోరఖ్‌పూర్‌లో మెదడువాపు వ్యాధి శాశ్వత పరిష్కారం ఎయిమ్స్ ద్వారా తొలగిస్తామని ప్రధాని మోదీ చెప్పారు. గోరఖ్‌పూర్‌లో %ూ××మీ% మరియు రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో ఇప్పుడు మెదడువాపు నుండి విముక్తి అనే ప్రచారం మరింత బలపడుతుందని ఆయన అన్నారు. ఇది ఇతర అంటువ్యాధులను నివారించడంలో %ఖూ%కి చాలా సహాయపడుతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ శతాబ్దం ప్రారంభం వరకు దేశంలో ఒక్క ఎయిమ్స్ మాత్రమే ఉండేది. అటల్ జీ మరో 6 ఎయిమ్స్‌ను ఆమోదించారు. గత 7 ఏళ్లలో 16 కొత్త ఎయిమ్స్‌ను నిర్మించేందుకు దేశవ్యాప్తంగా పనులు జరుగుతున్నాయి. దేశంలోని ప్రతి జిల్లాలో కనీసం ఒక వైద్య కళాశాల ఉండాలన్నదే మా లక్ష్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పరిశ్రమలను ప్రారంభించే ధైర్యం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి మాత్రమే ఉందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని ప్రజల కలలు నెరవేరాయని, ఎరువుల కర్మాగారం 1990లో మూసివేశారని, 2014 వరకు దానిని పునఃప్రారంభించేందుకు ఎవరూ చొరవ తీసుకోలేదన్నారు. దీన్ని ప్రారంభించే ధైర్యం కేవలం బీజేపీ ప్రభుత్వానికి మాత్రమే ఉందని రుజువైందన్నారు. కాగా, ఎరువుల కర్మాగారం ప్రతి సంవత్సరం 12.7 లక్షల మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను ఉత్పత్తి చేయనుంది.

## పాఠశాలల మూసివేత పుకార్లు నమ్మొద్దు: మంత్రి సబితా

(మొదటి పేజీ తరువాయి)

దీనికోసం స్కూళ్ల ప్రిన్సిపాల్స్ కూడా అవగాహన కల్పించాలని సూచించారు. స్కూళ్లలో పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# రైతుల ఆందోళన విరమణ..?

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై చర్చించి రేపు నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ప్రభుత్వ ముసాయిదా ప్రతిపాదనపై బుధవారం తుది నిర్ణయం తీసుకోనున్నారు. డిసెంబరు 4న, నిరసనకు నాయకత్వం వహిస్తున్న రైతు సంఘాల ఐక్య వేదిక %ూఖవీ%, నిరసన తెలిపిన రైతులందరి తరపున ప్రభుత్వంతో చర్చలు జరిపే అధికారం కలిగిన కమిటీలో ఐదుగురిని భాగస్వామ్యానికి ఎంపిక చేసింది. మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తర్వాత ఇంకా పరిష్కరించాల్సిన రైతుల సమస్యలపై కేంద్రంతో చర్చలు జరపడానికి ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

## కేసీఆర్ బచావో .. కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒప్పందం ప్రకారం రా రైస్, బాయిల్డ్ రైస్ కొంటామని కేంద్రం చెప్తోందన్నారు. రైతులకు కేంద్రం అన్యాయం చేయదని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంపై కేసీఆర్ ఇష్టానుసారం విమర్శలు చేస్తున్నారన్నారు. రైతుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందన్నారు. బాయిల్డ్ రైస్ కాకుండా రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు నష్టం చేకూర్చే చర్యలు చేయొద్దన్నారు. రా రైస్ ప్రతి గింజను కేంద్రం కొంటుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## యాసంగిలో వరి పంటకు బదులు లాభదాయకమైన పంటలు పండించాలి



వికారాబాద్ బ్యూరో 07 డిసెంబర్ ప్రజాపాలన : యాసంగిలో వరి పంటకు బదులు లాభదయాకమైన ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల ం ు త ు ల క ు సూచించారు. మంగళవారం ధారూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సూచించారు. కేంద్రంలో ప్యాడి క్లీనింగ్ యంత్రాన్ని, పనితీరును పరిశీలించారు. అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడుతూ, ఈ యాసంగిలో కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఐ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయడంలేదని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదని స్పష్టంగా చెప్పినందున, రైతులు వరి పండించి నష్టపోకుండా, వరికి బదులు మండలంలో అనుకూలమైన రాగి, కుసుమలు, మినుములు, పెసర, నువ్వులు, జొన్నలు తదితర పంటలు పండించి మంచి లాభాలు అర్జించాలని సూచించారు. మార్కుఫెడ్ సంస్థ వారు ఇట్టి పంటలను మంచి ధరకు కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, చెరువు క్రింద ఉన్న 200 ఎకరాల భూమిలో ఇతర పంటలు వేయుటకు వీలు పడదని, మరియు కోతుల కారణంగా ఇతర పంటలు నష్టపోతున్నామని తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ కోతుల సమస్యలు తీరుస్తామని అలాగే ఇంటి వినియోగం కొసం మాత్రమే వరి పండించుకోవాలని రైతులకు సూచించారు. పంట మార్పిడికి తగిన సూచనలు సలహాలను వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని తెలిపారు. రైతులు వరి పండించి ఇబ్బందులు పడొద్దని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, తహసీల్దార్ భీమయ్య, సర్పంచ్ చంద్రమౌళి, రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ రుద్రారం వెంకటయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ వంద శాతం



వెల్గటూర్, డిసెంబర్ 07(ప్రజా పాలన ప్రతినిధి) వెల్గటూర్ మండలం వంద శాతం కోవిడ్ టీకా వ్యాక్సినేషన్ తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా డి. డబ్ల్యు.ఓ వెల్గటూర్ మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ మంగళవారం ప్రజా పాలన ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని నియమించామని ఆయన తెలిపారు. మండలములోని ఓటర్ జాబితా ప్రకారం 39751 మంది ఓటర్లు ఉన్నారు. మొదటి డోసు వ్యాక్సిన్ టేకప్ వేసుకున్న వారు 37611ప్రస్తుతం మండలములు 13,231 మంది డోస్ వేసుకున్నారు. ఓటర్ జాబితా లో రెండు పేర్లు రావడం, చనిపోయిన వారిని గుర్తించి తొలగించడం, గ్రామములో లేక ఇతర ప్రాంతంలో నివసించే వారిని గుర్తించి అక్కడ టీకా వేసుకున్నారా లేదా వివరాలు సేకరిస్తున్నారు. మండలము వంద శాతం టీకా వేసుకునేందుకు ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారి ఆరోగ్య నియమించి వీరి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఆశా వర్కర్లు, అంగన్వాడి ఉపాధ్యాయులు, మహిళా సంఘ సి ఎ.లు, వి.ఆర్.ఏ.లు ఒక టీమ్ గా ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి ఇంటికి వెళ్లి టికా వేసుకున్నా వివరాలు సేకరిస్తూ న్నారు. రెండవ డోస్ టీకా వేసుకునే వివరాలు సమయం తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. అందరికీ సరిపోయే టీకామందు ఉన్నదని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ఉన్నతాధికారులు, వైద్య సిబ్బంది మండల సిబ్బంది గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరి సహకారం తీసుకుని కోవిడ్ టీకా వలన ఏమైనా అపోహలు ఉన్నాయి అనుకున్న వ్యక్తి అపోహలను తొలగించి వ్యాక్సినేషన్ చేసుకునేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు ప్రజలు సహకరించి కోవిడ్ బారిన పడకుండా చూసుకోవాలని ప్రజలకు జగిత్యాల జిల్లా డిడబ్ల్యూ.ఓ వెల్గటూర్ మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ విజ్ఞప్తి చేశారు.

## ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణం



యాదాద్రి డిసెంబర్ 7 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని అరూర్ గ్రామంలో గల ప్రాథమిక ఉప కేంద్రం ప్రహరి గోడ నిర్మాణానికి దాత తుమ్మల రవీందర్ రెడ్డి 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శోభారాణి ఆశా కార్యకర్తలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జన్మదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ భగాయత్ లో మొక్కలు నాటిన ఎంపీ సంతోష్ కుమార్



మేడిపల్లి, డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ భాగాయత్లో స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా కొన్ని వందల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సంతోష్ కుమార్ కు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. తదనంతరం సంతోష్ కుమార్ తో కేక్ కటింగ్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావు, టీఎస్ ఐ ఐ సి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త , ఎం బి సి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్లు స్వర్ణ రాజు, బొంతు శ్రీదేవి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,దన్ పాల్ రెడ్డి, గోల్లూరీ అంజయ్య ,గంధం జోత్స్న నాగేశ్వరరావు ,ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం స్ఫూర్తితో రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, గడ్డం రవి కుమార్, బద్దం భాస్కర్ రెడ్డి ,గరిక సుధాకర్,,గంగిడి కృష్ణారెడ్డి ,సాయి జన శేఖర్ ,ప్రవీణ్ ముదిరాజ్ , డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు ,డాక్టర్ బి వి చారి ,ఎండీ ముస్తాక్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి"ఆధ్వర్యంలో "మహంకాళి వీర వెంకయ్య" జ్ఞాపకార్థం" పేద మహిళలకు చీరలు పంపిణీ



మధిర డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి : మధిర సేవా సమితి ఆధ్వర్యంలో కీర్తి శే ష ం ల ం ' ' (శ్రీ మహంకాళి వీర వెంకయ్య""జ్ఞాపకార్థం" వారి సతీమణి సీతారావమ్మ మరియు కుమారులు, కోడళ్లు శ్రీనివాస రావు శివాని గోల్డ్ షాప్ ధనలక్ష్మి, జనార్ధన్ రావు సుజాత, కూతురు అల్లుడు రేగూరి పద్మ, చంద్రమౌళి, శ్రీనివాస రావు కూతురు అల్లుడు వంగవీటి ధనంజయ్ కుమార్, లక్ష్మీ సారిక, లచే అత్యంత నిరుపేద మహిళలకు "చీరలు" వారి ఇంటి దగ్గర పంపిణీ చేసినారులిఈ సందర్భంగా ముఖ్య అతిథులు సేవా సమితి, అధ్యక్షులు శ్రీ పల్లపోతు ప్రసాదరావు, చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి ,యర్రా లక్ష్మణ్, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వనమా కిరణ్ , శ్రీ మృత్యుంజయ దేవస్థాన ఆలయ ధర్మకర్త పబ్బతి రమేష్, పట్టణ కార్యదర్శి వంగవీటి రాజశేఖర్, దాచేపల్లి రాము,చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద మహిళలకు శ్రీనివాస్ రావు, జనార్ధన తండ్రి జ్ఞాపకార్థం సందర్భంగా జ్ఞాపకాలు మననం చేసుకుంటూ, గుర్తుగా అత్యంత నిరుపేదలకు చీరలు పంపిణీ చేయడం, ఈ మానవ జన్మకు సంతృప్తిని ఇస్తుందని తెలిపారు.

## ఏరియా ఆస్పత్రి ముందు ఇసుక, కంకర



బెల్లంపల్లి డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: సింగరేణి కార్మికులకు వైద్య సహాయం అందిస్తున్న బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రి ముందు కంకర కుప్పలు ఇసుక కుప్పలు పోసి కొందరు స్థానిక కాంట్రాక్టర్లు వ్యాపారాలు చేసుకుంటూ హాస్పిటల్ ముందట రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారని వెంటనే ఆస్పత్రి అధికారులు హాస్పిటల్ ను అందంగా ఉండేలాగా వెంటనే ఇసుక కంకర కుప్పలను తొలగించాలని ఇకముందు కూడా పోయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

## కౌన్సిలర్ భర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మునిసిపాల్టి 28 వ వార్డు కౌన్సిలర్ కెమ్మెట్టి సరిత భర్త శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంగళవారం నాడు ఆయనను వారింటికి వెళ్లి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల కంటే తమ ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్యాన్ని డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ వెంటనే కోలుకోవాలని ఆయన మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు తొంగల సత్యనారాయణ , మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన, తెరాస పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ,నేన్నల్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీమాగౌడ,కౌన్సిలర్ దామెర శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి రెవెల్లి విజయ్, తెరాస నాయకులుఎలిగేటి శ్రీను, బీమా శెంకర్,చిట్యాల మధు,గోలి శివ, టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు మురుకూరి శ్రావణ్, వెంకటేష్, తదితర స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి: టిడిపి బోనకల్ మండల కమిటీ




బోనకల్, డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండల తాసిల్దార్ రావూరి రాధిక కు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పార్లమెంటరీ రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో 70 శాతం మంది రైతులు వరిని పండిస్తున్నారని, గతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రం తో పాటు తొమ్మిది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. గత సంవత్సరం నవంబర్ నాటికే ఈ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని ,అదృష్టవశాత్తు బోనకల్ మండలంలో నెల రోజుల పాటు దిగుబడి ఆలస్యమైందన్నారు. ఈ నెల రెండవ వారంలో పంట దిగుబడి ప్రారంభమవుతుందని కనుక అధికారులు వెంటనే మేల్కొని ముందస్తు ప్రణాళికలతో రైతులకు నష్టం జరగకుండా చూడాలని, యాసంగి లో వరి పంటపై ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని, రైతులకు ప్రభుత్వం ఉచితంగా గన్నీ సంచులు అందించాలని, తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సాదినేని హనుమంత రావు, రాష్ట్ర గిరిజన సంఘం కార్యదర్శి శివల నాయక్ ,జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మైనేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి ముదిరాజులు కదిలి రండి

### ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు



బెల్లంపల్లి డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ గా ఎన్నికై బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజు లందరూ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం నాడు బెల్లంపల్లి కి వచ్చిన ఆయన మాట్లాడుతూ ముదిరాజుల హక్కుల సాధన కోసం ఎంతో శ్రమించి హక్కులను సాదిస్తున్న నాయకుడు బండ ప్రకాష్ అని, బండ ప్రకాష్ ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వివిధ జిల్లాలోని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మత్స్యకారులు,అందరూ అధిక సంఖ్యలో హాజరై ఆయనకు సంఘీభావం తెలపాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి, సంకేన పల్లి ప్రభాకర్ ముదిరాజ్, జిల్లా ఉ పాధ్యక్షులుదండబోయిన భాస్కర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శిపేట మల్లయ్య ముదిరాజ్,, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి అన్ని చర్యలు: ఎంపీపీ అరిగేల మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 (ప్రజాపాలన) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపిపి అరిగెల మల్లికార్జున్ అన్నారు. మండలంలోని చిర్రకుంట పాఠశాలలో 4వ తరగతి నుండి 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు"సోలార్ బల్బులు, పంపిణీ చేశారు. విద్యార్థుల సర్వతో ముఖాభి వృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు రాత్రిపూట చదువుకోవడానికి సోలార్ బల్బులు అందజేస్తున్నట్లు తెలిపారు. కరెంటు లేని సమయములో విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొనిచదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్ రాజ్, పంచాయతీ సెక్రెటరీ గౌతమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా మెమోరండం అందజేత



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి :తట్టి అన్నారం గ్రామ సర్వే నెంబర్ 127/2,127/3లో ఎటువంటి మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా అక్రమంగా కమర్షియల్ షెడ్లు నిర్మిస్తున్నారని మున్సిపల్ కార్యాలయంలో అనేకసార్లు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ, మున్సిపాలిటీ అధికారులు కమిషనర్ స్థానిక కౌన్సిలర్ లకు భయపడి అక్రమకట్టడాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేయాలని లేనియెడల గ్రామ ప్రజలతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గొరెంకల నరసింహ, మండల నాయకులు ముత్యాలు, గ్రామ ప్రజలు మునిందర్ రెడ్డి ఇ సర్వయ్య, కాజా సుధాకర్ గంగమ్మ గణేష్ మల్లయ్య, పాల్గొన్నారు.

## ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడిపల్లి, డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెరాస సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఎంపీ సంతోష్ కుమార్ ను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతిని అందజేశారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో గడ్డం రవికుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు క్రిష్ణారెడ్డి, గరిక సుధాకర్, డీజే సాయి, లేతాకుల రఘుపతిరెడ్డి, నరసింహారెడ్డి రామంతాపూర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. ముస్తాక్ లతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఇంట రొయ్యల పంట: వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 07 డిసెంబర్ ప్రజాపాలన : మత్స్యకారుల ఇంట రొయ్యల పంట అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మోమిన్ పేట్ మండల పరిధిలోని లినంది వాగులి చెరువులో లిమంచి నీటి రొయ్య పిల్లలలి ను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోమిన్ పేట్ నంది వాగు చెరువులో 96వేల మంచి నీటి రొయ్య పిల్లలను వదిలామన్నారు. మార్కెట్ లో రొయ్యలకు మంచి డిమాండ్ ఉందని మత్స్యకారులు ఆర్థికంగా మరింత నిలదొక్కుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాన్యం కోనబోమని రైతుల బతుకులను ఆగం చేస్తున్న కేంద్రం - ఎంసిఏ చైర్మన్ దామోదర్ రావు



జగిత్యాల, డిసెంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకునే బాధ్యత కేంద్రంపై ఉంటుందని ఆ బాధ్యతను మరిచి కేంద్రం ఎంపీలు రాజకీయ కుట్రలకు తెరలేపుతూ రాష్ట్ర ప్రభుత్వాలను భలి చేస్తున్నారని జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలునూరి దామోదర్ రావ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పలువురు పి.ఏ.సి.ఎస్. చైర్మన్ లతో కలిసి జగిత్యాల ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రావ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కృషితో కాళేశ్వరం జలాలతో నేడు రాష్ట్రంలో పంట సాగు గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. పంట సాగు పెరగడంతో పాటు బీడు భూములు కూడ సాగులోకి వచ్చాయన్నారు. అన్నం పెట్టే రైతుకు మేలు చేయాల్సిన కేంద్రం తెలంగాణలో పండిన ధాన్యం కొనబోమని ప్రకటించి రైతుల బతుకులను ఆగం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్లో ధరతో కోనే భాద్యత కేంద్ర ప్రభుత్వానిదని గత యాసంగి సీజన్లో పండించిన పంటనే పూర్తిగా తీసుకోకుండ నేటి కొత్త పంటకు గోదాములలో చోటు లేకుండ చేశారన్నారు. 2004 కంటే ముందు ఎఫ్.సి.ఐ. 40 శాతం రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసేదని, 2004 లో యు.పి.ఏ. ప్రభుత్వం ఎఫ్.సి.ఐ. కొనుగోలు మానేసి రాష్ట్ర ప్రభుత్వాలే కొనుగోలు చేసి ఇవ్వాలని నిబంధన పెట్టారన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ద్వారా ధాన్యం కొనుగోలు చెపిస్తోందని చెప్పారు. ఇప్పుడు తెలంగాణలోని ధాన్యం కొనుగోలు చేయమని ప్రకటించి ఇక్కడి రైతుల బతుకులను ఆగం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం ఉమ్మడి జాబితాలో ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్న దాతలకు మేలు చేసేలా జాబితాలో ఉందని ఇందులో కేంద్ర ప్రభుత్వానికే పూర్తి హక్కులుంటాయని తెలిపారు. దీనికితోడు స్థానిక ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ అర్వింద్ భాధ్యతను మరిచి మాట్లాడుతున్నరని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రైతులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ప్యాక్స్ ఛైర్మెన్లు ప్రత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి ఏనుగు మల్లారెడ్డి కల్లెడ పీఏ సీఎస్ ఛైర్మెన్ జోగినిపల్లి సందీప్ రావ్ గుర్నాథమ్ మల్లారెడ్డి లు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీలో కి ఆహ్వానం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి :మంగళవారం రోజు బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం మేటిళ్ల గ్రామానికి చెందిన ఇద్దరి యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్య అతిథి రంగారెడ్డి జిల్లా %జుఎ% మెంబర్ చెరుకూరి రాజు గారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ మేటిళ్ల గ్రామానికి చెందిన గుంటి రవి %వా%/0 సత్తయ్య ని ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ గా నియామక పత్రం అందజేసిన అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ గారు. ఈ కార్యక్రమంలో. చెరుకు భరత్ రాజ్, గుంటి శివ కుమార్, నాగటి ప్రవీణ్ కుమార్, చెరుకూరి చిన్నా పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ మాదిగల లొల్లి



బోనకల్, డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బోనకల్ జూనియర్ కళాశాల నందు కరపత్రం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా జాతీయ ఉపాధ్యక్షులు లంకా వెంకటేశ్వర్లు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ బి సి డి ల వర్గీకరణ కోసం 20 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేశామని , బిజెపి అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ చేస్తానని చెప్పి మాట తప్పారన్నారు. బిజెపి శీతాకాల సమావేశాల్లో ఏ బి సి డి బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. దీనికై ఈనెల 13న చలో ఢిల్లీ మాదిగల లొల్లి ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో మండలాల వారీగా, గ్రామాల వారీగా ప్రతి మాదిగ బిడ్డ కంకణం కట్టుకొని, ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. అలాగే నియోజకవర్గ ఇంచార్జ్ గద్దల వేణు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల నాయకులు మోదుగు రాము, ముదిగొండ మండల అధ్యక్షుడు కొత్తపల్లి నరసయ్య, చింతకాని మండల అధ్యక్షుడు దారెల్లి ధర్మయ్య, నాయకులు తోట ఈశ్వర్, మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కాగజ్ నగర్ డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి : కాగజ్ నగర్ పట్టణంలో మంగళవారం రోజున ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారని హరీష్ రావు తెలిపారు. 66 మందిని పరీక్షించగా అందులో 39 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని, అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించ బడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఫౌండేషన్ అధ్యక్షులు డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

## ఎంపీ సంతోష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ అధ్యక్షులు ఎండీ ముస్తాక్



వేడిపల్లి, డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్లో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామంతాపూర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండీ ముస్తాక్ ఎంపీ సంతోష్ కుమార్ ను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి పూల మొక్కను అందజేశారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎండి ముస్తాక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జగదీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



బెల్లంపల్లి , డిసెంబర్ 7, ప్రజాపాలన ప్రతినిధి. : బెల్లంపల్లి పట్టణం లోని 28 వ వార్డ్ హనుమాన్ బస్తీలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రంజిత్ ఇంటికి మంగళవారం వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా వచ్చే పరిహారాన్ని వెంటనే ఇచ్చే ఏర్పాటు చేస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి వెంటనే 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వెంట నూనేటి సత్యనారాయణ, కౌన్సిలర్ సరితా శ్రీనివాస్, భీమా గౌడ్, రేవెల్లి విజయ్, భీమశంకర్, చిట్యాల మధు, గోలి శివ, ధర్మేందర్, వెంకటేష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సిపిఎం పార్టీ దూరం

బోనకల్ ,డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సిపిఎం దూరంగా ఉండాలని ఆపార్టీ అగ్రనాయకత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుండి ఓటు హక్కు కలిగినవారు మొత్తం 97 మంది ఉన్నారు. వారిలో మధిర మండలం మల్లారం ,బోనకల్లు మండల మోటమర్రి ఎంపీటీసీలు మృతి చెందటంతో మొత్తం 95 ఓట్లు ఉన్నాయి. వీటిలో సిపిఎంకి 11 ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్సీ ఓట్లను మండలాల వారీగా పరిశీలించగా మధిర మున్సిపాలిటీలో 22 ఓట్లు ఉండగా టిఆర్ఎస్ ,సిపిఎం ఒక ఓటు ఉంది. ఎర్రుపాలెం మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 12 టిఆర్ఎస్ గెలుపొందగా ఒక స్థానంలో కాంగ్రెస్ ఒక స్థానంలో తెలుగుదేశం గెలుపొందింది. బోనకల్ మండలంలో 13 ఎంపిటిసిలు ఉండగా మోటమర్రి ఎంపిటిసి మృతిచెందడంతో 12 మంది ఎంపిటిసిలు ఉన్నారు. వారిలో నలుగురు టీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాగా, ఐదుగురు సిపిఎం పార్టీకి చెందిన వారు. 3 కాంగ్రెస్ కు చెందిన వారు ఉన్నారు. చింతకాని మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఆరుగురు గెలుపొందగ, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు నలుగురు గెలుపొందగ సిపిఎం సిపిఐ పార్టీలు తలా రెండు స్థానాల్లో విజయం సాధించారు. ముదిగొండ మండలం మొత్తం 17 ఎంపిటిసిలు ఉండగా టిఆర్ఎస్ 9 స్థానాల్లో విజయం సాధించగ, కాంగ్రెస్ 4 సిపిఎం మూడు స్థానాల్లో విజయం సాధించింది ,ఒక ఓటు బీజేపీకి ఉంది. మొత్తం మీద ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో అధికార టీఆర్ఎస్ పార్టీకి అత్యధిక ఓట్లు కలిగి ఉన్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 08, డిసెంబరు 2021


## 'మద్దతు' రద్దే రైతుకు మేలు

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టబద్ధత కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పంట దిగుబడులకు సరైన గిట్టుబాటు ధర ఖాయంగా లభించినప్పుడు మాత్రమే తమకు అధిక ఆదాయం సమకూరుతుందని వాళ్లు భావిస్తున్నారు. అయితే కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఉంటే ఉత్పత్తులు పెరిగిపోయి ఆర్థికవ్యవస్థకు భారమై పోవడమే కాకుండా రైతులతో సహా అందరి ఆదాయాలు తగ్గిపోతాయని ప్రభుత్వం వాదిస్తోంది. మిగులు వ్యావసాయక ఉత్పత్తులను తక్కువ ధరకే ఎగుమతి చేయడం అనివార్యమవుతుందని, దీనివల్ల ఎవరికీ ప్రయోజనముండదు కనుక ఎంఎస్‌పి వ్యవస్థను రద్దు చేయడం సహేతుకమేనని పాలకులు సమర్థించుకుంటున్నారు. మరి ఇటువంటి పరిస్థితిలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమెలా? కనీస మద్దతు ధర లభిస్తున్న వరి, గోధుమకు బదులుగా అధిక విలువ గల ప్రత్యామ్నాయ పంటల సాగుకు మళ్లేలా రైతులను ప్రోత్సహించడం ఎంఎస్‌పి సమస్యకు తొలి పరిష్కారం. మన రైతులు కేరళలో మిరియాలుబీ కర్ణాటకలో గంధం, పోక వృక్షాలుబీ మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో మామిడి, ఆంధ్రలో మిరప, బిహార్‌లో తమలపాకులు మొదలైన వాటిని ఉత్పత్తి చేస్తున్నారు. ఇవన్నీ మంచి ధర లభించే వ్యవసాయక ఉత్పత్తులు. వీటిని సాగు చేసే రైతులు సాధారణంగా కనీస మద్దతు ధరకు ఆరాటపడరు, ఆందోళన చేయరు. ప్రపంచవ్యాప్తంగా అధిక విలువ ఉన్న పంటల సాగుతో ఉన్న సౌలభ్యమిది. టునీసియాలో ఆలివ్‌లను, ఫ్రాన్స్‌లో ద్రాక్షను, నెదర్లాండ్స్‌లో తులిప్ పువ్వులను, అమెరికాలో అక్రోట్‌లను, సౌదీ అరేబియాలో ఖర్జూరాలను విరివిగా సాగు చేస్తారు. వీటన్నిటికీ అంతర్జాతీయ విపణిలో మంచి ధర లభిస్తుంది. వాటి సాగుదారులు ఎవరూ ఆదాయం విషయంలో ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదు. నెదర్లాండ్స్‌లో తులిప్ పువ్వుల సాగులో వ్యవసాయ కూలీకి రోజుకు పదివేల రూపాయల ఆదాయం లభిస్తుంది. మనమూ తులిప్ పువ్వుల సాగును విరివిగా చేస్తే రైతు కూలీలకు పదివేల రూపాయల దినసరి ఆదాయం సమకూర్చడం సాధ్యమవుతుంది. మరో ముఖ్యమైన విషయమేమిటంటే విభిన్న పంటలసాగు విషయంలో మనకు ఒక సహజసిద్ధమైన అనుకూలత ఉంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా శీతోష్ణ పరిస్థితులలో వైవిధ్యముంది. తులిప్ పువ్వులను దక్షిణాదిన శీతాకాలంలోనూ, ఉత్తరాదిన వేసవిలోనూ సాగు చేయవచ్చు. ఏడాది పొడుగునా వివిధ వ్యవసాయక ఉత్పత్తులను అధిక ధరకు అంతర్జాతీయ విపణిలో విక్రయించుకోగల సౌలభ్యం మనకు మాత్రమే ఉంది. ఫ్రాన్స్‌కు గానీ, నెదర్లాండ్స్‌కు గానీ ఇటువంటి అనుకూలత లేదు. కనీస మద్దతు ధర మూలంగా నెలకొన్న విషమ పరిస్థితికి రెండో పరిష్కారం ఇప్పటికే అమలుపరుస్తున్న నగదు బదిలీ మొత్తాలను మరింతగా పెంపొందించడం. మనదేశంలో మూడుకోట్ల రైతు కుటుంబాలు ఉన్నాయని అంచనా. ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి 1 లక్ష రూపాయలు నగదు రూపేణా బదిలీ చేయడం ద్వారా ఆ కుటుంబాలకు మౌలిక లేదా ఆవశ్యక కనీస ఆదాయాన్ని సమకూర్చాలి. ఇలా కనీస ఆదాయాన్ని కల్పించడం ద్వారా కనీస మద్దతు ధరల విధానాన్ని ఉపసంహరించుకోవడంతో పాటు ఎరువులు, క్రిమిసంహారక మందులు, విద్యుత్తు, నీరు, ఆహారధాన్యాలు, ఎగుమతులపై ఇస్తున్న సబ్సిడీలను పూర్తిగా రద్దు చేయాలి. ఇది జరిగినప్పుడు మార్కెట్‌లో వరి, గోధుమ ధరలు తగ్గుతాయి. దీంతో రైతులు అనివార్యంగా మామిడి, తమలపాకులు మొదలైన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తారు. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించనప్పుడు ఆ విషయమై రైతులు ఆందోళన చెందవలసిన అవసరముండదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడదు. ఎందుకంటే ప్రభుత్వం యావత్ రైతు కుటుంబాలకు లక్ష రూపాయల నగదును బదిలీ చేయడం ద్వారా కనీస ఆదాయాన్ని సమకూరుస్తుంది కదా. కనీస మద్దతు ధరను, సకల సబ్సిడీలను ఉపసంహరించుకోవడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ. 6 లక్షల కోట్లు ఆదా అవుతాయని అంచనా. ఇందులో రూ. 3 లక్షల కోట్లను ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి లక్ష రూపాయల చొప్పున పంపిణీ చేయవచ్చు. తమకు కనీస ఆదాయం సమకూరుతున్నందున పంట దిగుబడులకు మంచి ధర లభించకపోతే ఆందోళన చెందవలసిన అవసరం రైతులకు ఉండదు. ఈ పరిష్కారాలను అమలుపరచడంలో తొలి అవరోధం వ్యవసాయ పరిశోధకుల నుంచే రావడం ఒక వైపరీత్యం. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్), వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధనా వ్యవస్థల అధికారులు, నిపుణులు (రీసెర్చ్ బ్యూరాక్రసీ) వ్యవసాయాభివృద్ధికి దోహదం చేసే పరిశోధనలను వినూత్న రీతుల్లో చేపట్టే విషయంలో అంతగా ఆసక్తి చూపడం లేదు. వారికి సంతృప్తికరమైన వేతనభత్యాలతో పాటు ఉద్యోగ భద్రత ఉంది. ప్రయోజనకరమైన పరిశోధన చేసినా చేయకపోయినా వారి వేతనం వారికి లభిస్తుంది. ప్రామాణికం కాని పరిశోధనా పత్రాలను అప్రమాణిక జర్నల్స్‌లో ప్రచురించడం ద్వారా తమ వృత్తి సామర్థ్యాన్ని ప్రకటించుకునే పరిశోధకులే అధికంగా ఉన్నారనేది ఒక నిష్ఠుర సత్యం. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని ఈ రీసెర్చ్ బ్యూరాక్రసీని పూర్తిగా ఉపసంహరించుకుని, పరిశోధనా ప్రాజెక్టులను ప్రభుత్వ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలకు కాంట్రాక్ట్ పద్ధతిన ఇవ్వాలి. పరిశోధనలు అన్నీ లక్ష్య ప్రాతిపదికన జరగాలి. వివిధ పంటల సాగు తక్కువ వ్యయంతో జరిగి, రైతులకు అధిక ఆదాయం సమకూరేందుకు పరిశోధనలు దోహదం చేయాలి. అప్పుడు మాత్రమే దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల రైతులకు మంచి ఆదాయం సమకూరుతుంది. ప్రతిపాదిత పరిష్కారాల అమలులో ఎదురయ్యే రెండో అవరోధం భారత ఆహార సంస్థ, ప్రజా పంపిణీ వ్యవస్థ. రైతులు ఉత్పత్తి చేసే ఆహారధాన్యాల కొనుగోలు, నిల్వ, రవాణా, విక్రయం మొదలైన ఆవశ్యక కార్యకలాపాల వల్లే అవి వర్ధిల్లుతున్నాయి. కనీస మద్దతు ధరను ప్రభుత్వం ఉపసంహరించుకుంటే వాటి ఉద్యోగులకు ఆదాయం కొరవడుతుంది. కనుక ప్రతిపాదిత పరిష్కారాలను రాజకీయవేత్తలు అమలుపరచకుండా వారు అడ్డుకుంటున్నారు. నిర్దిష్ట పంటల సాగు విషయంలో రైతుల దోలాయమానం ఈ పరిష్కారాల అమలుకు ఒక సమస్యను కల్పిస్తోంది. వరి, గోధుమ దిగుబడులు ఒక సంవత్సరం చాలా హెచ్చుస్థాయిలో మరుసటి సంవత్సరం చాలా తక్కువగా ఉండవచ్చు. దీని వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (భారత ఆహార సంస్థ)ను 'ఫుడ్ ట్రేడింగ్ కార్పొరేషన్'గా మార్చివేయడమే పరిష్కారం. ధరలను నిలకడగా ఉంచేందుకు వివిధ పంట ఉత్పత్తుల సేకరణకు ముందుగా కాంట్రాక్టులు కుదుర్చుకోవడం ఈ సంస్థ బాధ్యతగా ఉండాలి. పరిస్థితులను బట్టి పంట ఉత్పత్తుల ఎగుమతి లేదా దిగుమతి చేసుకోవడం కూడా ఈ సంస్థ బాధ్యతగా ఉండాలి. ఇలా, సబ్సిడీలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఆహారధాన్యాలను పుష్కలంగా సమకూర్చుకోవడం సాధ్యమవుతుంది.

# జాతి పరువు తీస్తున్న తెలుగు సీఎంలు



దేశ రాజధాని ఢిల్లీలో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలుగువారి పరువు తీస్తున్నారు. ఒక ముఖ్యమంత్రి పూటకో మాట చెప్పి కేంద్రాన్ని దూషిస్తూ అబద్ధాలు ప్రచారం చేయడం ద్వారా పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుంటే, మరో ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఆర్థికంగా దిగజార్చి అప్పుల పాలు చేయడమే కాకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వరదలకు గ్రామా లకు గ్రామాలు కొట్టుకుపోతే బాధ్యతారహితమైన ప్రకటనలు చేస్తున్నారు. హుజూరాబాద్ ఉపఎన్నికలో టిఆర్ఎస్‌ను ప్రజలు ఘోరంగా ఓడించిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కలలో కూడా కాషాయ ధ్వజం రెపరెపలు కనపడడం ప్రారంభమైనట్లున్నది. దీనితో బిజెపికి వ్యతిరేకంగా ప్రజల్లో ఏ విధంగా ప్రచారం చేయాలో అన్న ఆలోచనతో ఆయన ధాన్యం సేకరణపై బూటకపు ఆరోపణలు చేయడం మొదలుపెట్టారు. కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని, ముడిబియ్యాన్ని కానీ, ఉప్పుడు బియ్యాన్ని కానీ సేకరించడం లేదని గోబెల్స్ ప్రచారం చేయడం కొనసాగించారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని దద్దమ్మ అంటూ దూషించారు. ఎవరినైనా నోటికొచ్చినట్లు దూషిస్తే తెలంగాణ ప్రజలు నమ్మే రోజులు పోయాయి. అంతేకాకుండా ఆయన తిట్లకు ప్రతితిట్లు తిట్టేందుకు రాష్ట్ర బిజెపి నేతలు సిద్ధంగా ఉండడంతో కేసిఆర్ తిట్లకు విలువ లేకుండా పోయింది. ప్రతి రోజూ బూటకపు ఆరోపణలు చేయడం, పార్లమెంటు ఉభయ సభల్లో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులతో నిరసన ప్రదర్శనలు చేయించడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా చిత్రించాలని ఆయన ప్రయత్నించారు. కానీ కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి పీయూష్ గోయెల్, సహాయమంత్రి నిరంజన్ జ్యోతి పార్లమెంట్ సాక్షిగా వాస్తవాలను ప్రజల ముందుంచడంతో టిఆర్ఎస్ నేతల నోళ్లు మూతపడ్డాయి. భారత ఆహార సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారమే రాష్ట్రాలనుంచి బియ్యం సేకరిస్తామని, తెలంగాణ విషయంలో ఎలాంటి అన్యాయం జరగలేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ ఒప్పందం ప్రకారం మొత్తం 94.53 లక్షల టన్నుల్లో ఎంత ఇస్తే అంత సేకరిస్తామని, ఉప్పుడు బియ్యంతో సహా మొత్తం బియ్యం సేకరిస్తామని కేంద్రం ప్రకటించింది. విచిత్రమేమంటే భారత ఆహార సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కూడా తెలంగాణ బియ్యం సరఫరా చేయలేకపోయిందని పీయూష్ గోయెల్ వెల్లడించడంతో కేసిఆర్ సర్కార్ అసలు స్వరూపం బయటపడింది. 2019%--%20లో 61.92 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తామని చెప్పి కేవలం 42.99 లక్షల టన్నులు సరఫరా చేశారు. గత ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల టన్నులకు గాను 32.66 లక్షల టన్నులే సరఫరా చేశారు. ఉప్పుడు బియ్యం 24.75 లక్షల టన్నుల మేరకు తొలుత లక్ష్యంగా విధిస్తే ఈ మొత్తాన్ని పెంచాలని తెలంగాణ ప్రభుత్వం అడిగింది. దీనితో కేంద్రం ఈ లక్ష్యాన్ని 44.75 లక్షల టన్నులకు పెంచింది. అయినప్పటికీ ఇందులో కూడా కేవలం 27.78 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసింది. మిగతా 17లక్షల టన్నులు పెండింగ్‌లో ఉంది. ఇంకా 29 లక్షల టన్నుల ముడి, 17 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం రాష్ట్రం నుంచి రావాల్సి ఉన్నదని కేంద్రమంత్రి పార్లమెంట్‌లో వెల్లడించారు. అక్టోబరు 7న పీయూష్ గోయెల్ రాసిన లేఖ ప్రకారం ఇప్పటికే ఐదుసార్లు పొడిగింపు ఇచ్చినప్పటికీ, తెలంగాణ తగిన నిల్వలను సరఫరా చేయలేకపోయింది. మరో వైపు ఆంధ్రప్రదేశ్‌లో భారీ వరదల భీభత్సం జరిగితే జగన్మోహన్ రెడ్డి రోమ్ తగలబడుతుంటే నీరో ఫిడేల్ వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి స్వంత జిల్లా కడపలో ప్రకృతి విలయంతో కంటే, మానవ తప్పిదంతో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టమే ఎక్కువ ఉన్నదని రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర అధికారుల బృందం తెలిపింది. విపత్తుల విధ్వంసం ఎంత భయానకంగా ఉంటుందో జగన్ సర్కార్ అంచనా వేయలేకపోయింది. అన్నమయ్య ప్రాజెక్టు ఆనకట్ట తెగిపోయే ప్రమాదం పొంచి ఉన్నదని మీడియా ముందుగా చెప్పినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం సీరియస్‌గా తీసుకోలేదు. వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ నుంచి స్పష్టమైన హెచ్చరికలు ఉన్నాయని విపత్తు నిర్వహణ శాఖ ఇచ్చిన నివేదిక స్పష్టం చేసినప్పటికీ రాష్ట్రం చేతులు ముడుచుకుని కూర్చుంది. పైగా కడప బీభత్సాన్ని ప్రత్యేక విమానంలో చూడడానికి వెళుతూ, ముఖ్యమంత్రి తన అనుయాయులతో నవ్వుతూ సెల్ఫీలు దిగడం చూస్తే ప్రజల బాధలంటే ఆయనకెంత నవ్వులాటగా ఉన్నదో అర్థమవుతోంది. ఆనకట్ట తెగిపోయి గ్రామాలు కొట్టుకుపోయిన విషయాన్ని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర షెఖావత్ పార్లమెంట్‌లో ప్రకటించి జగన్ ప్రభుత్వ వైఫల్యాన్ని జాతీయ స్థాయిలో బహిర్గతం చేశారు. తమ తప్పు ఒప్పుకునే బదులు వైసీపీ మంత్రులు కొందరు కేంద్రమంత్రిపైనే దాడి చేయడం దురదృష్టకరం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి ప్రభుత్వాలు ఉన్నందుకే కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఆనకట్టల భద్రతకు బిల్లును ప్రవేశపెట్టింది. తెలంగాణలో కేసిఆర్ దూషణల ద్వారా తన రాజకీయ ప్రత్యర్థులపై దాడి చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిస్థితి మరింత శ్రుతిమించిపోయి, మంత్రులు, ఎమ్మెల్యేలు అనాగరిక రీతుల్లో దాడిచేయడం కొనసాగుతోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సతీమణిపై కూడా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం వైసీపీ ఎమ్మెల్యేల కుసంస్కారాన్ని, స్త్రీలపై వారికున్న నీచమైన అభిప్రాయాలను వెల్లడించింది. తన అవినీతిని, హత్యారాజకీయాలను, అధికార దుర్వినియోగాన్ని అసమర్థ నిర్ణయాలను, దిగజారిపోతున్న ఆర్థిక వ్యవస్థను ఎవరైనా విమర్శిస్తే వారిపై భౌతికంగా కాకపోతే సంస్కారహీనమైన భాషతో దాడులు చేయడాన్ని జగన్, ఆయన అనుయాయులు అలవరుచుకున్నారు. ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ ప్రయోజనాలను కాపాడతాయని, ప్రజల ప్రాంతీయ అస్తిత్వాన్ని పరిరక్షిస్తాయని ఎవరైనా భావిస్తే అంతకంటే అమాయకత్వం ఉండబోదని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసిఆర్, జగన్ ప్రభుత్వాల తీరుతెన్నులను గమనించిన వారికి అర్థమవుతుంది. ఇద్దరూ తమ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రజల అస్తిత్వాన్ని తాకట్టుపెట్టారు. తెలంగాణ అస్తిత్వం పేరుతో కేసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు వేల కోట్లు హస్తగతం చేసుకుంటే మరోవైపు ఏపీలో జగన్ కూడా ప్రజలను దోచుకోవడమే పరమావధిగా భావిస్తున్నారు. అందుకే దేశ ప్రయోజనాలను కాపాడడంతోపాటు రాష్ట్రాల అస్తిత్వాన్ని కూడా కాపాడగలిగిన ఏకైక జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రజలు తెలుసునే పరిస్థితి ఏర్పడుతోంది. రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు భారతీయ జనతా పార్టీయే భవిష్యత్ ఆశాకిరణం.

# పెప్సీ 'దుంప' తెగింది




పెప్సీ కంపెనీ తాను ఉత్పత్తి చేసే బంగాళాదుంప చిప్స్ బ్రాండ్ 'లేస్'పై హక్కులను కోల్పోయింది. ప్లాంట్ వెరైటీస్ ప్రొటెక్షన్ అథారిటీ పెప్సీ రిజిస్ట్రేషన్?ను డిసెంబర్ 3న రద్దు చేసింది. ఇది విత్తనంపై హక్కును నిలుపుకోవటంలో భారత రైతులు సాధించిన ఘనవిజయం. బంగాళాదుంప పంటలో ఉపయోగించే ఈ వంగడాలను మన దేశానికి 2009లో తీసుకువచ్చారు. రైతులకు ఈ విత్తనాలను అందించి, వారు పండించాక వారి నుంచి బంగాళదుంపలను కొనుగోలు చేసేట్టు పెప్సీ ఒప్పందాలను కుదుర్చుకున్నది. దేశంలో 12 రాష్ట్రాలలో 24 వేల మంది రైతులకి లైసెన్సుపై ఈ బంగాళాదుంప విత్తనాలను ఇచ్చి తిరిగి వారి నుంచి బంగాళాదుంపలు కొనేటట్లుగా కాంట్రాక్ట్ వ్యవసాయం చేస్తున్నది. 'యఫ్.యల్.2027' అని పిలవబడే ఈ బంగాళదుంపలను చిప్స్‌గా తయారు చేసి 'లేస్' అన్న బ్రాండ్ పేరుతో పెప్సీ కంపెనీ అమ్ముకుంటున్నది. 2016 ఫిబ్రవరి 2న ఈ రకపు వంగడాన్ని 2001 చట్టం (ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ ఏక్ట్–పీపీవీఎఫ్ఆర్) 64, 65 సెక్షన్ల క్రింద పెప్సీ కంపెనీ పేటెంటు నమోదు చేసుకున్నది. దీనిపై పూర్తి హక్కులు తమకే చెందుతాయని, తమ అనుమతి లేకుండా ఎవరూ ఆ రకాన్ని పండించటానికి వీలు లేదని ప్రకటించింది. చట్టాల పేరున సాంప్రదాయక రైతు విత్తన హక్కుపై దాడి చేయటానికి ప్రయత్నించింది. రెండు సంవత్సరాల క్రితం గుజరాత్‌లో ఈ రకం బంగాళ దుంపలను సాగు చేస్తున్న నలుగురు రైతులపై పెప్సీ కంపెనీ మేధోసంపత్తి హక్కుల ఉల్లంఘన కేసులు పెట్టింది. నష్ట పరిహారంగా ఒక్కొక్క రైతు ఒక కోటి ఐదు లక్షల రూపాయలను, అంటే మొత్తం రూ.4.2 కోట్లను, చెల్లించాలంటూ కోర్టు ద్వారా డిమాండ్ చేసింది. 2018 ఏప్రిల్ 8న అహ్మదాబాద్ సిటీ సివిల్ కోర్టు ఎక్స్ పార్టీ డిక్రీ ఇచ్చింది. రైతులు కోర్టులో లేకుండానే, రైతులను విచారించకుండానే, రైతుల లాయర్ లేకుండానే మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది. అయితే యావత్ భారత దేశ రైతులు, ప్రజాస్వామిక వాదులు రైతు విత్తన హక్కు కోసం నిలబడ్డారు. కోర్టు కేసులు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. గుంటూరు దగ్గర తుమ్మలపాలెంలో కూడా పెప్సీ కంపెనీ వద్ద రైతు సంఘాలు కలిసి ఆందోళన చేశాయి. పెప్సీ కంపెనీ తయారు చేస్తున్న చిరుతిళ్ళను, కూల్ డ్రింకులను బహిష్కరించాలని రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. ఆనాడు ఎన్నికల ముందు దేశవ్యాప్త ఆందోళనల ఫలితంగా పెప్సీ కంపెనీ కేసులన్నీ వెనక్కి తీసుకున్నది. కానీ విత్తనంపై హక్కు తమదే అన్న వాదనను మాత్రం మార్చలేదు. చట్టం ప్రకారం రైతులకు విత్తనం తయారుచేసుకునే హక్కులేదని వాదిస్తూనే వచ్చింది. ఇందుకు ప్రతిగా రైతు సంఘ నాయకురాలు కవిత కురుగంటి రైతుల విత్తన హక్కుకోసం పిటీషన్ వేశారు. రైతుల విత్తన హక్కును పెప్సీ కంపెనీ ఉల్లంఘిస్తున్నదని, పీపీవీఎఫ్ఆర్ చట్టం ప్రకారం వారికిచ్చిన రిజిస్ట్రేషన్ చెల్లదని ఆమె రైతుల తరపున పిటీషన్ దాఖలు చేశారు. చట్టంలోని సెక్షన్ 64ను పెప్సీ వాడుకుంటే, రైతులు అదే చట్టంలోని సెక్షన్ 39(1)ను ఉదహరించారు. ఈ సెక్షన్ ప్రకారం వ్యవసాయానికి విత్తనాలను నాటటం, తిరిగి నాటటం, విత్తనాలను మార్చుకోవటం, పంచుకోవటం లేదా విక్రయించటానికి రైతులకు అవకాశం ఉన్నది. ఈ చట్టం అమలులోకి రాకముందులాగానే రైతులకు హక్కులన్నీ ఉంటాయని కూడా సెక్షన్ 39 చెప్తున్నది. కాకపోతే రైతులు బ్రాండులతో విత్తనాలను అమ్మకూడదు. ఈ రక్షణ నిబంధనలు విత్తన రకాలపై పేటెంటును అనుమతించటంలేదని, కాబట్టి పెప్సీకి చెందిన 'యఫ్.సి 5' బంగాళదుంప రకానికి మంజూరు చేసిన మేధోరక్షణను రద్దు చేయాలని రైతుల తరపున వచ్చిన వాదనను పీపీవీఎఫ్ఆర్ అథారిటీ అంగీకరించింది. రైతులకు విత్తనాలను తయారు చేసుకునే హక్కు ఉన్నదని, బ్రాండ్ లేని విత్తనాలను అమ్ముకునే హక్కు కూడా రైతుకు ఉన్నదని ఒప్పుకుంది. పెప్సీ కంపెనీ వాదనలను కోర్టు తిరస్కరించింది. ఆ బంగాళాదుంప వంగడంపై హక్కులు పూర్తిగా పెప్సీకో కంపెనీవి కావని తీర్పు చెప్పింది. ఈ మేరకు పెప్సీకో పేరిట ఉన్న రిజిస్ట్రేషన్ హక్కులను రద్దుచేస్తూ పీపీవీఎఫ్ఆర్ అథారిటీ శుక్రవారం తీర్పు ఇచ్చి సందిగ్ధాన్ని తొలగించింది. గతంలో కంపెనీకి ఇచ్చిన పేటెంటు హక్కుల రిజిస్ట్రేషన్ సర్టిఫికెటును రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించింది. ఈ తీర్పువలన మన దేశ రైతులకు చారిత్రక విజయం లభించింది. ఏ కార్పొరేట్ కంపెనీ అయినా విత్తనంపై సంపూర్ణ హక్కు పొందే అవకాశం లేకుండా స్పష్టమైన తీర్పును, పీపీవీఎఫ్?ఆర్ అథారిటీ చైర్‌పర్సన్ కె.వి.ప్రభు ఇచ్చారు. రైతులోకం స్వాగతించవలసిన తీర్పును సాధించిన కవితా కురుగంటి అభినందనీయులు.

## ఓమిక్రాన్ వైరస్ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది: తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమయ్య



పాలేరు డిసెంబర్ 7 ప్రజనపాలన ప్రతినిధి : గోవా యాత్రకు వెళ్లిన ప్రజాప్రతినిధులు అందరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, లేదంటే మానవ మనుగడకు ఎ ఓమిక్రాన్ వైరస్ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని... బెంగుళూరు లో ఎ ఇప్పటికే ఓమిక్రాన్ కేసుల సంఖ్య పెరిగిందని కావునవిహార యాత్రకు వెళ్లొచ్చిన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి క్వారయింటైన్ లో ఉ చిన తర్వాతే ఓటు వేసేందుకు పోలింగ్ బూత్ లలోకి అవకాశం. కల్పించాలని, ఇట్టి విషయం పై జిల్లా కలెక్టర్ గౌతమ్, వైద్య ఆరోగ్యశాఖ దృష్టి పెట్టాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల సోమయ్య ఆదివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచంలో కరోనా సృష్టించిన ప్రళయానికి లక్షలాదిమంది బలి అయినారు. దాని నుంచి తేరుకున్న సమయంలో దేశంలో ఎడతెరిపి లేకుండా వస్తున్న ఉప ఎన్నికల వలన కరోనా కు ప్రజలు ఇంకా బలవుతూనే ఉన్నారు. అందులో భాగంగానే తెలంగాణ లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల బరిలో నిలబడిన అభ్యర్థులు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ జడ్పిటిసీలను, కార్పొరేటర్లను తీసుకొని గోవా, బెంగుళూరుకు తరలించడం జరిగింది. కరీంనగర్ వాళ్లను కర్ణాటకకు, ఖమ్మం జిల్లా వాళ్ళను గోవాలో ఉంచారు. అక్కడ బీచ్ లు, పార్క్ ల వెంట ఇష్టానుసారంగా తిరుగుతూ మాస్క్ లు ధరించకుండా డిస్కో డ్యాన్స్ లు వేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పటికే బయటి దేశాల నుంచి వచ్చినటువంటి వాళ్ళతో సెల్ఫీలు దిగుతూ కాలక్షేపం చేస్తున్నారు. కర్ణాటక లో ఇప్పటికే దాదాపు ఓమిక్రాన్ వ్యాధితో చికిత్స పొందుతున్నా విషయాన్ని ప్రభుత్వ యంత్రాగం గుర్తు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓమిక్రాన్ వైరస్ వ్యాప్తి పొంచి ఉన్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ, ఆయా జిల్లాల కలెక్టర్ ల సమన్వయం తో ప్రజల ను అప్రమత్తం చేసేందుకు ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లను చేసింది. దీంతో జిల్లా కలెక్టర్ గౌతమ్ కూడా వైరస్ ను నియంత్రించి సమస్యను అధిగమించాలంటే మాస్క్ తో పాటు వ్యాక్సిన్ తప్పనిసరని వెల్లడించారు. అదేవిధంగా పోలీస్ యంత్రాంగం మాస్క్ ధరించని వారిపై రూ. 1వేయి ల ఫైన్ విధిస్తూనే ఉంది. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయడం బాగానే ఉంది. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో ఖమ్మం జిల్లా నుంచి పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థ లు ఓట్లను రాబట్టుకునేందుకు కార్పొరేటర్ల నుంచి మొదలుకొని జడ్పిటిసిల ను మభ్యపెట్టేందుకు విహార యాత్రల కు తీసుకెళ్లిన విషయం విదితమే. ఒక్క ఖమ్మం జిల్లాలోని ప్రజాప్రతినిధులను గోవా తీసుకెళ్లేందుకు ఆరు బస్ లలో కరీంనగర్ మీదుగా బెంగుళూరు చేర్చి అక్కడి నుంచి గోవా చేర్చారు. ఇప్పటికే బెంగుళూరు లో కేసుల సంఖ్య పెరిగినట్లు ప్రసారసాధనాలలో వస్తున్నాయి. సెకండ్ వేవ్ లో ఎదురైన కరోనా విపత్కర పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## స్థానికత ప్రస్తావన లేని ఉద్యోగుల కెటాయింపు ఉత్తర్వులు

### మంజూరైన పోస్టుల్లో పనిచేస్తున్న పోస్టులు, ఖాళీపోస్టుల దామాషా పాటించాలి



బోనకల్ ,డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సీనియారిటీతో పాటు స్థానికత, ఖాళీల దామాషాను కూడా పరిగణనలోకి తీసుకుని నూతన జిల్లాలకు ఉపాధ్యాయుల కెటాయింపు చేయాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 317 లోస్థానిక కేడర్లలో ఉద్యోగుల కెటాయింపుకు సీనియారిటీని మాత్రమే ప్రాతిపదికగా తీసుకోనున్నారు. ఎస్సీ, ఎస్టీ లు, 70% పైబడి వైకల్యం కలిగి, మానసిక వైకల్యం కలవారు, కారుణ్య నియామకం పొందిన వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. దంపతులు ఉద్యోగులైతే జిల్లాల కెటాయింపు తర్వాత వేర్వేరు జిల్లాలకు కెటాయించబడితే దరఖాస్తు చేసుకుంటే ఖాళీల లభ్యతను బట్టి కేటాయింపు లో మార్పు చేస్తామన్నారు. నూతన జిల్లాల్లో ఉద్యోగుల సమతౌల్యత పాటించటంపై నిర్ధిష్టమైన సూచనలు లేవు. ఉద్యోగుల కెటాయింపులో స్థానికత ప్రస్తావనే లేదు. సీనియారిటీ తో పాటు స్థానికతను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఖాళీల సంఖ్య ఏవిధంగా ఉండబోతుందో స్పష్టత లేదు. జిల్లా/ జోనల్/ మల్టీ జోనల్ క్యాడర్లలో సీనియారిటీ ప్రకారం ఉద్యోగులను కోరుకున్న జిల్లాకు కెటాయిస్తే ఖాళీల్లో అసమతౌల్యత ఏర్పడుతుందని, పదోన్నతులు, నియామకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని,క్యాడర్ విభజనలో మంజూరైన పోస్టులు, పనిచేస్తున్న ఉద్యోగులు, ఖాళీలను దామాషా పద్ధతి పాటించాలని, రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్క సంఘానికి గుర్తింపు ఇవ్వలేదని, టిజిఓ, టీఎన్జీవో సంఘాల ప్రతినిధులను మాత్రమే జిల్లా కమిటీ సమావేశాలకు ఆహ్వానించాలనటం సమంజసం కాదని ,ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు ఉన్న అన్ని సంఘాల ప్రతినిధులనూ ఆహ్వానించానిలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్షులు బి. ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు కంభం రమేష్, ఉపాధ్యక్షురాలు పి.సుశీల, కోశాధికారి ఆలస్యం పుల్లారావు, యంసిఆర్ చంద్ర ప్రసాద్, కె.అనిల్ కుమార్, శ్రీనివాసరావు, పి.నరసింహారావు, పి.గోపాల్ రావు,కె. సౌభాగ్య లక్ష్మి,కె. నాగలక్ష్మి, యన్. సైదారావు, జి శ్రీనివాసరావు, ఎం నారాయణ రావు, టి లక్ష్మి , తదితరులు ఉన్నారు.

## కార్తీక మాసం పెద్దజాతర హుండీ ఆదాయం రూ.6,31,056



వికారాబాద్ బ్యూరో 07 డిసెంబర్ ప్రజాపాలన : శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం అనంతగిరి కార్తీక మాసం పెద్ద జాతర హుండీ ఆదాయం రూ.6,31,056 లు వచ్చినవని ఆలయ ఈఓ టి.నరేందర్, ఆలయ వ్యవస్థాపకులు ఎన్.పద్మనాభం లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొడంగల్ ఈఓ ఏ బాలరాజు పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపకులు పద్మనాభం, ఈఓ టి నరేందర్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించడం జరిగింది. హుండీ ఆదాయం రూ. 6,31,056 లు వచ్చినవి. ఈ లెక్కింపులో శాంతకుమార్ జూనియర్ అసిస్టెంట్ శాంతుకుమార్, స్థానిక పోలీసులు భక్తులు పాల్గొన్నారు. ఇట్టి హుండీ కార్తీక మాసంలో కేవలం 28 రోజులకు గాను ఇట్టి హుండీ వెలువడిందని ఆలయ వ్యవస్థాపకులు ఎన్.పద్మనాభం, ఈఓ టి.నరేందర్ లు తెలిపారు.

## మధిర ప్రాంత పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చిన సర్వే నెంబర్ 163 భూ స్థలాల్లో రోడ్లులు, కరెంటు, మంచి నీటి వసతి కల్పించండి మహాప్రభో



మధిర డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో సర్వే నెంబర్ 163 లో ఆత్కూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నభూ స్థలాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం క్రింద మధిర ఎస్సీ కాలనీకి చెందిన పేద వాళ్లకు 2007 సంవత్సరంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన్నారు. 2014 వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు క్రీస్తు శేషులు మేకల వెంకటేశ్వర్లు నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు మరియ సెల్ టవర్ ఎక్కి ప్రాణత్యాగ పోరాటాల ఫలితంగా అప్పటి మధిర నగర పంచాయతీ పరిధిలో నివసిస్తున్న అటువంటి ఎస్సీ లతోపాటు ఇతర కులాల పేదలకు ,బీసీ కుల పేదలందరికీ కలిపి 2014 సంవత్సరములో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ గా వున్న ఇప్పటి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు అందజేశారుఐదు సంవత్సరాల క్రితం ప్లాట్లు చేసి స్థలాలు అప్పగించిన నేటి వరకు ఎటువంటి రోడ్లు వేయడం గాని, కరెంటు లైన్లు, పోల్స్ ఏర్పాటు చేయడం గాని, కనీసం నీటి వసతి కల్పించడం చేయకపోవడం చేత పేదవాళ్లు లబ్ధిదారులు గుడిసెలు ఏర్పాటు చేసుకోవడానికి గాని ,రేకుల షెడ్డులు వేసుకొని నివసించుటకు ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం చేత అద్దె ఇళ్లల్లో ఇరుకు గదుల్లో మగ్గుతూ ఒకే కుటుంబంలో వున్న పిల్లలకు పెళ్లిళ్లు అవడం చేత రెండు మూడు ఫ్యామిలీ చిన్న చిన్న పిల్లలతో నానా అవస్థలు పడుతున్నారుటిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఇస్తున్న డబల్ బెడ్రూమ్ ఇల్లు ఆత్మకూరు గ్రామ పంచాయతీ పరిధిలో పేద ప్రజలకు ప్రక్కనే ఉన్నటువంటి స్థలాల్లో డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించి రోడ్లులు, కరెంటు, మిషన్ భగీరథ వాటర్ సదుపాయం అన్ని వసతులతో లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది ఒక దశాబ్దం పైగా ఇచ్చిన ఇళ్ల స్థలాలు లో ఎటువంటి ఇండ్ల నిర్మాణాలు చేపట్టటానికి ప్రభుత్వం గానీ అధికారులు గానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం అత్యంత బాధాకరం ఇప్పటికైన మధిర ప్రాంత పట్టా లబ్ధిదారుల బాధ్యులకు ఇల్లు ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన వసతులు రోడ్లు కరెంటు మంచినీటి వసతి కల్పించగలరని వేడుకుంటున్నారుఈ సందర్భంగా లిఆత్మకూర్ గ్రామ సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి రామకృష్ణ ను కలిసి తమ గోడు వినిపించి మాకు ఇండ్లు ఏర్పాటు చేసుకొనుటకు రోడ్లు కరెంటు, మంచి నీటి వసతి కల్పించాలని బాధ్యులు కోరడమైనది.సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి మాట్లాడుతూ జడ్పీ చైర్పర్సన్ లింగాల కమల రాజు దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్తానని సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 07 డిసెంబర్ ప్రజాపాలన : రానున్న కోవిడ్ ముప్పును అరికట్టెందుకు ప్రతి ఒక్కరికి వాక్సినేషన్ చేసి 100 శాంతం లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి గూగుల్ మీట్ ద్వారా వాక్సినేషన్ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2వ విడత డోస్ మిగిలిపోయిన మొదటి డోస్ వాక్సినేషన్ ను 15 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. జడ్పీ సీఈఓ, డీపీవో, డిఆర్డిఓ, వైద్య అధికారులు పూర్తి బాధ్యత వహించి గ్రామాలలో ప్రతి ఒక్కరికి వాక్సినేషన్ అయ్యేలా చూడాలన్నారు. వాక్సినేషనకు ముందు గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో టామ్ టామ్ వేయంచాలన్నారు. ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం సమయాలలో వాక్సినేటర్ లను వాహనాలలో తీసుకొని వెళ్లి వాక్సినేషన్ చేయించాలని తెలిపారు. 2వ డోస్ కు సంబంధించి వైద్య అధికారులతో సమాచారం సేకరించుకొని ఆశా, విఆర్ఓ, విఆర్ఏ, గ్రామ కార్యదర్శులతో ప్రతిరోజు సాయంత్రం 4:00 గంటల నుండి 6:00 గంటల వరకు అందుబాటులో ఉన్నవారందరికీ వాక్సినేషన్ చేయాలన్నారు. వాక్సినేషన్ పై ప్రతిరోజు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని ఈ సందర్బంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈరోజు నుండి 2వ డోస్ వాక్సినేషన్ రెండు రోజులలో పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు మొదటి డోస్ వేసుకోని వారిని గుర్తించి వారం రోజులలో 100 శాంతం లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు.

హరితహారం :

రాబోవు వర్షాకాలంలో 7వ మరియు 8వ విడత హరితహారంకు సంబంధించిన శాఖల వారిగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సూచించారు. ఈరోజు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అందరు జిల్లా అధికారులతో హరితహారం 2022-23, 2023-24 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈసారి జిల్లాలో డిఫరెంట్ గా హరితహారం నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా %=ఒదీ%, పంచాయతీ రాజ్ ప్రధాన రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పెద్ద మొత్తంలో చేపట్టి పచ్చదనం ఉట్టిపడేలా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండల వ్యవసాయ అధికారికి 20 ఎకరాల చొప్పున రైతు పొలాల వద్ద మొక్కలు నాటే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు, రైతు పొలాలు, పరిశ్రమిక వడలు, రోడ్లకు ఇరువైపులా పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు శాఖల వారిగా లక్ష్యాలను 15 రోజులలో సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు పక్కన నాటే ప్రతి మొక్కకు ట్రీగార్డ్ లు ఏర్పాటు చేసి రక్షించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్య, %ణఖీ% వేణుమాధవ్, %ణ=ణూ% కృష్ణన్, %ణజూ% రేణుకదేవి, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, %ఎవ్త్రశీ% తుకారం, స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువులో మృతదేహం లభ్యం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు లో లభ్యమైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం పోలీసుల కథనం ప్రకారం ఇబ్రహీంపట్నం కు చెందిన మతిస్థిమితం లేని అబ్దుల్ రజాక్ తండ్రి అబ్దుల్ ఖాదర్, వయస్సు 65 సంవత్సరాలు, గత 40 సంవత్సరాల మానసికంగా మతిస్థిమితం సరిగా లేక, ఇబ్రహీంపట్నంలో బిక్షాటన చేసుకుంటూ రోడ్ల పైనే తిరుగుతూ జీవనం గడిపేవాడని, తరుచుగా ఇబ్రహీంపట్నం చెర్వులో స్నానం కు వెళ్ళేవాడు. ఈనెల 6వ తేదీన స్నానానికి అని ఇబ్రహీంపట్నం చెర్వులోకి వెళ్ళి ప్రమాదవశాత్తూ కాలుజారి చెర్వులో పడిపోయి చనిపోయాడు. 7 వ తేదీ ఉదయం 11 గంటలకు చెర్వులో శవం అయి కంపించగా, అక్కడున్న స్టానికులు చూసి పోలీసు వారికి సమాచారం ఇచ్చినారని, ఈ విషయం పై మృతుని అన్న కొడుకు చాంద్ పాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఉదయానికి పోస్టుమార్టం నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు.

## దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య



మధిర డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి:మధిర మండల పరిధిలోని దెందుకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఈరోజు ఖమ్మం జిల్లా వైద్య శాఖ అధికారి ఎస్. యాదయ్య సందర్శించారు. పాఠశాల ఆవరణలోని టాయిలెట్స్ నిర్వహణ పట్ల, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పట్ల, సంతృప్తి చెంది, పి .డీ సృజన దగ్గరుండి వంట చేస్తున్నందుకు ఆమెను అభినందించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణదాసు, తదితర ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, సి.యల్.ఎస్ ఉన్నపటికీ తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే వాడాలని విద్యార్థుల భవిష్యత్ ముఖ్యమని తదితర అంశాల పై పలు సూచనలు సలహాలు చేశారు.

## నీట్ పరీక్షల్లో సామాజిక వర్గాలకు అన్యాయం



బోనకల్, డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి, : దేశవ్యాప్తంగా వైద్య విద్యకు నిర్వహిస్తున్న నీట్ పరీక్షల్లో వెనుకబడిన సామాజిక వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని దళిత గిరిజన బహుజన సాధికారత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం పుల్లయ్య తెలియ చేశారు. బోనకల్ ప్రభుత్వ కళాశాలలో దళిత గిరిజన బహుజన సాధికారత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం పుల్లయ్య బై. పీ. సి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షల్లో వెనుకబడిన సామాజిక వర్గాల కు తీవ్ర అన్యాయం జరుగుతుందని, క్యార్పొరేట్ కాలేజ్ లో చదువుతున్నా విద్యార్థులకు ఎక్కువ సీట్స్ రావటం వల్ల దళిత గిరిజన వర్గాల విద్యార్థులు వైద్య విద్యా కు దూరం అవుతున్నారని , తమిళనాడు రాష్ట్ర సి ఎం స్టాలిన్ తో సహా ఇతర రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు వ్యతిరేకిస్తున్నారు . ముందు ముందు నీట్ కు సంబంధించిన కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలియ చేశారు.

## దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 07 డిసెంబర్ ప్రజాపాలన : శనీశ్వర ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నూతన పాలక వర్గ కమిటీకి సూచించారు. మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలోని లిశ్రీ శనైశ్వర స్వామిలి దేవస్థాన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముందుగా లిశ్రీ శనైశ్వర స్వామిలి స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సంలో పాల్గొని, నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శనీశ్వర ఆలయ కమిటీ పాలక వర్గ చైర్మన్ గా మహిపాల్ రెడ్డి, కమిటీ సభ్యులుగా రవిచందర్, రుక్మిణి, రాములు, వెంకటేశం, చంద్రయ్య, మల్లయ్య గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి గౌరవ లికెసిఆర్లి దేవాలయాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠదామం డంపింగ్ యార్డును పరిశీలించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ కమిషనర్ డా.రామకృష్ణా రావుతో కలిసి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠదామం మరియు డంపింగ్ యార్డును పరిశీలించారు.వైకుంఠ దామంలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ వెంకట్ రెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. 100% తడి పొడి చెత్తను వేరు వేరు చేసిన చెత్తనే తీసుకురావాలని స్వచ్ ఆటో వారికి ఆదేశించారు. చెత్త సెగ్రిగేషన్ యంత్రం పనితీరును మరియు సేకరించిన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతులలో శుద్ధి చేసి సేంద్రీయ ఎరువుల తయారీని పరిశీలించారు. అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు.ఈ పర్యటనలో మున్సిపల్ ఏ ఈ వినీల్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ జగన్ మోహన్, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, బొడిగే కృష్ణా గౌడ్, బండారు రవీందర్, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధమైన దత్తత పై అవగాహన...



ఎర్రుపాలెం డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: చట్ట బద్ధత కలిగిన దత్తత పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొన్నేళ్లుగా పిల్లలు కలగని దంపతుల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ... దత్త తీసుకునే విషయంలో ప్రతి ఒక్కరూ చట్టబద్ధమైన దత్తతకు సిద్ధం కావాలని, పిల్లల రక్షణకు ఐసిడిఎస్ సహకారం ఉంటుందని, ఆయన అన్నారు. అనంతరం డాక్టర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి ద్వారా దత్తత తీసుకోవడం అనే అంశంపై ఆయన మాట్లాడారు. మధిర నియోజకవర్గ ఐసిడిఎస్ సిడిపిఓ శారదదా శాంతి,ఐసిడిఎస్ ఏసిడిపిఓ కృష్ణ శ్రీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, సూపర్వైజర్లు వెంకటరమణ, అంగన్వాడీ టీచర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి...



ఎర్రుపాలెం డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ విల్లులు దాటించిన ఓ మహెూన్నతుడా...
"నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు జనం కోసం జీవిస్తే జనంలో నిలుస్తావు అంటూ నింగికెగిసిన...
నవభారత నిర్మాత, రాజ్యాంగ ప్రదాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 65 వ వర్ధంతిని కనీసం ఈ తెలంగాణ రాష్ట్ర %ట=ూ% పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి ఆ మహనీయుడుకి నివాళులు అర్పించకపోవడం చాలా బాధాకరం దురదృష్టకరం అని మధిర నియెజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ కండిచ్చారు...


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## మల్లాపూర్ మండల మహిళ నిరుద్యోగులకు శుభవార్త



మల్లాపూర్, డిసెంబర్ 07 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో గిరిజన సంక్షేమ మిని గురుకుల పాఠశాల (బాలికలు) ఒడ్డె లింగపూర్ మరియు మల్లాపూర్ విద్యాలయంలో బోధనేతర సిబ్బంది అవుట్ సోర్సింగ్ పద్ధతి పై నియమించుటకు దరఖాస్తులు కొరవడుచున్నవని ప్రాంతీయ సమన్వయాధికారి శ్రీ డి.ఎస్ వెంకన్న గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరములు మిని గురుకులం ఒడ్డెలింగపూర్ అకౌంటెట్ (1), అర్హత డిగ్రీ బీ కామ్ కంప్యూటర్స్ జీతం:10,000, ఏ యన్ ఎమ్ (1) మరియు ఎస్ ఎస్ సి %ఉ% ఎమ్ పి హెచ్ డబ్ల్యు జీతం 9,000 అలాగే మిని గురుకులం మల్లాపూర్ కుక్ ,కిచెన్ హెల్పర్ ,విద్య అర్హత 7వ తరగతి, జీతం 7500. కావున అర్హత ఆసక్తి గల గిరిజిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కొరవడుచున్నవి, విద్య అర్హత జిరాక్స్ పత్రాలతో 19-12-2021 లోపు సంప్రదించగలరు. స్థానిక గ్రామం, మండల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. దరఖాస్తులు సమర్పించవల్సిన చిరునామా హెడ్ మాస్టర్%ఉ% వార్డెన్ మినిగురుకులం ఒడ్డెలింగపూర్ పూర్తి వివరాలకు. ం91 96521 41962 ఒడ్డెలింగపూర్, ం91 95023 31270 మల్లాపూర్.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం



బోనకల్ ,డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: వరి ధాన్యం దిగుబడి వస్తున్న సమయంలో వరి రైతులకు ఇబ్బంది కలగకుండా మండలంలోని పది వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఐ, సిపిఎం పార్టీలు బోనకల్లు మండలం తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ బోనకల్ మండలంలో 70 శాతం మంది రైతులు వరిని పండిస్తున్నారని, గతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రం తో పాటు తొమ్మిది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. గత సంవత్సరం నవంబర్ నాటికే ఈ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలియజేశారు అదృష్టవశాత్తు మన మండలంలో ఒక నెల రోజుల పాటు దిగుబడి ఆలస్యమైందని, ఈ నెల రెండవ వారంలో పంట దిగుబడి ప్రారంభమవుతుందని , అధికారులు వెంటనే మేల్కొని ముందస్తు ప్రణాళికలతో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యం గల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఎం మండల నాయకులు ఏడు నూతల లక్ష్మణరావు, చెన్నా లక్షాద్రి, బిళ్ళ విశ్వనాథం, సీపీఐ నాయకులు సాధనపల్లి అమర్ నాధ్ , సిఐటియు మండల నాయకులు బోయినపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎం పీ పి అని చులకనగా చూస్తే సహించం

**బహుజన గిరిజన సాధికారత సంస్థ అధ్యక్షుడు గంధం పుల్లయ్య**



బోనకల్ డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ ఎం పి పి కంకణాల సౌబాగ్యం ఒక దళిత రాలు అనే ఉద్దేశం తో ప్రోటో కాల్ పాటించకుండా చులకనగా చూస్తే సహించేది లేదని దళిత గిరిజన బహుజన సాధికారత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం పుల్లయ్య బోనకల్ మండలం గార్లపాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇసందర్భంగా మాట్లాడుతూ వార్త పత్రికలో వచ్చిన వార్త కథనాన్ని స్పందించి ఒక మండలానికి ప్రథమ పౌరురాలు గా వున్న ఎంపీపీ ని ప్రభుత్వ కార్యక్రమాలకు అహ్వానించక పోవటం ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ అధికారులు అగౌరవంగా వ్యవహరించడం సరికాదని సామాజిక వర్గ పరంగా ఆలోచించి చులకన గా చూడటం సరికాదని ఆమెకు ఇవ్వవలసిన తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరికూటి బాలు, విజయరాజు,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మేకవనంపల్లీలో మాదిరి ఎన్నికల నిర్వహణ: సర్పంచ్ శశిధర్ రెడ్డి




వికారాబాద్ బ్యూరో 07 డిసెంబర్ ప్రజాపాలన : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేకవనంపల్లిలో మాదిరి ఎన్నికలు నిర్వహించారని సర్పంచ్ శశిధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో స్వయంగా, స్వానుభవంగా తెలుసుకునే అవకాశం కల్పించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలలో పాల్గొని ఓటు వేయడానికి పూర్తి అవగాహన పొందుటకు మాదిరి ఎన్నికలు ఎంతగానో ఉపయోగపడుతాయని స్పష్టం చేశారు. తరచూ విద్యార్థులకు ఉపయుక్తమైన కార్యక్రమాలు నిర్వహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మల్లయ్య, సి.వేణుగోపాల్, పి.అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు సమత, అనురాధ, గీతానందిని, అమృత, వెంకటయ్య, జె.వెంకటయ్య, అశోక్, ప్రేమలత, వెంకట లక్ష్మీ, గీతాంజలి, జ్యోత్స్న, సూర్యప్రకాష్, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ కులాల 'ఉప వర్గీకరణ' కు వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా మరియు నిరసన ప్రదర్శనలు



హైదరాబాద్ 06 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: ఎస్సీ కులాలను ఉప వర్గీకరించవద్దని 'జాతీయ మాల మహానాడు' ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా మరియు నిరసనలు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య గారు మాట్లాడుతూ, సుప్రీమ్ కోర్టు తీర్పును మరియు జాతీయ ఎస్సీ కమిషన్ నివేదికలను గౌరవించి ప్రభుత్వాలు ఎస్సీల ఉప వర్గీకరణను మానుకోవాలని, బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటన చేస్తూ.... దేశంలో మెజారిటీ రాష్ట్రాలు ఉప వర్గీకరణను ఒప్పుకోవడం లేదని, అందుకు ఇది సాధ్యం కాదని తెలుపగా మరొక వైపు కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, నారాయణ స్వామి సామజిక సాధికారత మంత్రి ఎల్ మురుగన్ పశు సంవర్ధక సహాయ మంత్రులు వర్గీకరణ చేస్తామని, మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నారని ఇది వారి ద్వంద నీతికి నిదర్శనమని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చెన్నయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్యతో పాటు మాల మహానాడు తెలంగాణ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నమ్మ, తెలంగాణ అధికార ప్రతినిధి ఎడ్ల కృష్ణయ్య, తెలంగాణ ఉపాధ్యక్షులు బ్యాగరి చెన్నయ్య, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కావలి రమేష్, ఉపాధ్యక్షులు చెన్నయ్య, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు చిక్కుడు గుండాలు, వరంగల్ రూరల్ అధ్యక్షులు నర్సింగ రావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జాకబ్ ప్రతాప్, జెట్ ప్రోలు కొల్లాపూర్ అధ్యక్షులు, సూర్యాపేట మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు పెయ్యల గీత, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, నేరేడుచర్ల మండల అధ్యక్షురాలు శోభ, నాయకులు యాకుబ్, నర్సింగ రావు, కడగండ్ల యాదగిరి, రాష్ట్ర కోశాధికారి కావలి హన్మంతు, ముసలయ్య, భాస్కర్ పాల్వంచ, రాజ్ కుమార్ తదితరులు మరియు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి వందలాది మంది మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమన్ని విజయవంతం చేయండి



కోరుట్ల, డిసెంబరు 07 (ప్రజాపాలన ప్రతినిధి):మాదిగల వర్గీకరణపై డిసెంబరు 13,14 తేదీన న్యూఢిల్లీలో జరగబోయే ధర్నాను విజయవంతం చేయాలని కోరుట్ల నియోజవర్గ యూత్ నాయకులు కుంటల వికాస్ తెలిపారు.అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు నీ పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టాలని అయన డిమాండ్ చేశారు.

## జోగినిపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు



కొడిమ్యాల, డిసెంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం రోజున తె రా స మండల శాఖ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు.పూల మొక్కలను పండ్ల మొక్కలను నాటి కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు.అనంతరం తెరాస అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సమస్త జీవకోటికి మొక్కలే ప్రాణాధారం అయినందున ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి వాటిని సంరక్షించి, పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సదుద్దేశంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ను జోగిని పల్లి సంతోష్ కుమార్ తలపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు నసీరొద్దీన్, తెరాస పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ శుకూర్,%=దీూ% మండల అధ్యక్షులు అంకం రాజేశం, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొలాపురం రమేష్, తెరాస మండల ఉపాధ్యక్షుడు రొడ్డ శరత్, మహంకాళి గంగరాజం, మొగిలి రాకేష్,కాయిత రాజు,చెల్ల లక్మణ్, కోలకాని సత్యం,బైరివెంకటి, ఇంత్యాజ్, చెన్న నరేందర్, శేఖర్,సాగర్,పిట్టల శ్రినివాస్,సచిన్,సుంకె నరేష్, రమేష్, మహేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

వెల్గటూర్, డిసెంబర్ 04 (ప్రజాపాలన ప్రతినిధి) : స్తంభంపల్లి చెరువులోకి ఉచిత చేప పిల్లలు స్తంభంపల్లి గ్రామంలోని మత్స్యకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం 2లక్షల చేపపిల్లలను మంజూరు చేయగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు శనివారం పెద్ద చెరువులో వదిలారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చెరువులో చెప పిల్లలను వదలడంపట్ల మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఫయాజ్ ఉద్దీన్ మత్స్యకారులు నాగుల రాజయ్య, నాగుల రమేష్, గుమ్ముల రాజయ్య, నాగుల వెంకయ్య, వాసం పల్లి తిరుపతి,నాగుల మహేష్, గుమ్ముల వెంకయ్య, గుమ్ముల గంగన్న, గుమ్ముల రమేష్ నాగుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన గీతా కార్మికుడికి నివాళి

**గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రంగు రామగౌడ్**



మల్లాపూర్, డిసెంబర్ 07 ( ప్రజాపాలన ప్రతినిధి): మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన చిట్యాల నర్సయ్య గీత కార్మికుడు సోమవారం ఈత చెట్టు పైనే గుండెపోటు రాగా చెట్టు పై నుండి పడి మరణించడం జరిగింది. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రంగు రామగౌడ్ చిట్యాల నర్సయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘము ప్రధాన కార్యదర్శి, న్యాయవాది కట్ట నర్సాగౌడ్, కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల కన్వీనర్లు గొల్లపల్లి రామా గౌడ్, మరిపెల్లి నారాయణ గౌడ్, మాజీ సర్పంచులు తోట సత్యనారాయణ గౌడ్, వేముల ఆనంద్ గౌడ్, నాయకులు పొన్నం రామగౌడ్, వేముల సత్యనారాయణ గౌడ్, వేముల రవి గౌడ్, రేగుంట గౌడ సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి

**మండల వ్యవసాయ అధికారి నారాయణ..**



పాలేరు, డిశంబర్ 7:ప్రజాపాలన ప్రతినిధి :యాసంగిలో వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి నారాయణ రైతులకు సూచించారు.మంగళవారం మండలంలోని చెరువుమాదారంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పంట లపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరి పంటను కేంద్రం కొను గోలు చేసే అవకాశం లేనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇకపై ఉండవన్నారు. వరి మాత్రమే పండిస్తామనే రైతులు విత్తన ఉత్పత్తి కంపెనీలు, రైసుమిల్లర్లతో అగ్రిమెంటు ఉన్న రైతులు మాత్రమే వరి సాగు చేయాలని సూచించారు. వరి సాగుకు బదులుగా పప్పు దినుసు పంటలైన పెసర, మిను ము, వేరుశనగ, జొన్నలు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శిరీష, సొసైటీ చైర్మన్ పగిడిపత్తి శ్రీను, మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## అఆలు

జూనియర్ బేసిక్ (జెబిఎస్) స్కూల్‌లో 1957 జూన్ వర్షాకాలంలో మూడో తరగతిలో నేను, రాజనర్సయ్య ఒకేరోజు చేరాము. జెబిఎస్‌ను మర్కజీ బడి అని పిలిచేవారు. అది ఇప్పుడు పదవ తరగతి దాకా పెరిగి న్యూ హైస్కూల్ అయింది. కప్పల దామోదర్, ఊటూరి ఉమాపతి, ఆర్. గంగాధర్, ఊటూరి బుచ్చిరాజం, పి. జయప్రకాష్, కొక్కుల మారుతి, తదితరులం జెబిఎస్ నుండి క్లాస్‌మేట్లు. భీమనాతి ప్రభాకర్ లొత్తునూరులో నాల్గవ తరగతిదాకా చదువుకొని ఐదవ తరగతికి మా జెబిఎస్ బడిలో చేరాడు. అలా చిన్నప్పటినుంచి క్లాస్‌మేట్లయ్యాము.

మర్కజీ బడిలో నన్ను 'బేతి శ్రీరాములు' అని చేర్పించాడు మా తాత. అమ్మ ఈ విషయమై తాతతో కొట్లాట పెట్టుకుంది.

'మా ఇంటిపేరు మిట్టపెల్లి కదా! బేతి అని ఎందుకు ఎక్కిచ్చినవ్' అని అడిగింది మా అమ్మ.

'మీ నాన్న మా ఇంటికి పెంపకం వచ్చిండు. పెద్ద కొడుకు తీరుగ ఇంట్లో పెరిగిండు. ఇల్లు, జాగలు పంచి ఇచ్చిన. నా పేరే, నా వంశం పేరే నిలవడాలె' అని తాత వాదించాడు. అమ్మ అందుకు అంగీకరించలేదు. ఆ తర్వాత అమ్మ పట్టుబట్టి తమ్ముని ఇంటిపేరు మిట్టపెల్లి అని రాయించింది.

అరేయ్ తొరేయ్ అని పిలుచుకోవడంపట్ల భీమనాతి ప్రభాకర్ తల్లి రాజేశ్వరమ్మకు కూడా ఇష్టం ఉండేది కాదు. దాంతో ప్రభాకర్, మేము అలా పిలుచుకోవడం మానేశాము. ఒకసారి కాంతం వాళ్ళ అమ్మ దేవక్క ప్రభాకర్‌ను బెదిరించింది.

ఒకసారి సెంట్రల్ ఎక్సైజ్ అధికారి భార్య తన కొడుకును అరేయ్ తొరేయ్ పిలవడం చూసింది. వాళ్ల అటెండర్లను పంపింది. వాళ్ళు ప్రభాకర్ కాళ్లు చేతులు పట్టుకొని మేకపిల్లలా వీడ్చుకుపోయారు. ఆమె అటెండర్‌తో కొట్టించే ప్రయత్నం చేసింది. ఆమె కూడా కొట్టడానికి వచ్చింది. వాళ్ళ కొడుకు తల్లిచాటుకు ఉండిపోయాడు.

"నా కొడుకును అరేయ్ తొరేయ్ అంటావురా" అంటూ చెయ్యి పట్టి గట్టిగ మెలిబెట్టే ప్రయత్నం చేసిందామె. ప్రభాకర్ వణికిపోయాడు. ఏడుపొక్కటే తక్కువ. నేను, రాజనర్సయ్య దగ్గరకు పోవాలా వద్దా అని ఆలోచిస్తున్నాము. రాజనర్సయ్య అమ్మమ్మ అంటూ అరిచాడు. బోగ నర్సమ్మ ఎవల్రా అంటూ ఇంట్లోకెల్లి పరిగెత్తుకొచ్చింది. వారి ఇంటికెదురుగానే సెంట్రల్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం. బోగ నర్సమ్మను చూసి అధికారి భార్య చేతులను, కట్టెను పడేసి కొడుకును తీసుకొని విసవిసా ఇంట్లోకి వెళ్లిపోయింది. అటు దేవమ్మ, ఇటు ప్రభాకర్ తల్లి రాజేశ్వరమ్మ, ఎక్సైజ్ అధికారి భార్య, మరోవైపు బండి నర్సయ్య సార్ బోధనలతో చాలామందిమి అరేయ్ తొరేయ్ అని పిలుచుకోవడం బాగా తగ్గిపోయింది. వారి సాంఘిక, ఆర్థిక హోదా మాలో అనేక సంకోచాలను కలిగించింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఎన్ఎస్ఎస్ ఉత్తమ అధికారిగా గంగాపురం సరిత



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 7ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వ యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో జాతీయ సేవాసంస్థ (%చీూ%) రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా గంగాపురం సరిత ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యువడవ క్రీడల కార్యదర్శి నవీన్ మిట్టల్ ప్రకటన విడుదల చేశారు. 2018 సంవత్సరంకు గాను ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల ఆద్యర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు సరిత ప్రోగ్రాం ఆఫీసర్ గా విధులు నిర్వహించారు. 2017-18 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయిలో ఆరుగురు అధికారులు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. జనవరిలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఈ అవార్డును సరిత అందుకొనున్నారు. తాను ఈ అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి: వామపక్షాలు ధర్నా



మధిర డిసెంబర్7 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ యార్డ్ బైపాస్ రోడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వామపక్షాల ఆధ్వర్యంలో మధిర విజయవాడ రోడ్డు నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని ప్రాంతాల్లో ప్రారంభించాలని ,ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తుల కాకుండా ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .మార్కెట్లో రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని వామపక్షాల బృందం పరిశీలించింది .ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బెజవాడ రవి ,మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంట పండించిన పంటను మార్కెట్కు తీసుకువచ్చి అమ్మకానికి చూపుతున్న ప్రభుత్వాలు మాత్రం కొనుగోలు చేయట్లేదని వాటిని వెంటనే కొనుగోలు చేయాలని ,ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తుల రాకుండా ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . రైతులు పండించే మార్కెట్లో ఆరబోసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయడం లేదని ఇప్పటికే తుఫాన్ లాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చి రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కొనుగోలు చేయకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నర్సింహారావు పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి ,మండల కార్యదర్శి మంద సైదులు, టౌన్ కమిటీ సభ్యులు పడకంటి మురళి ,%ు%.రాధాకృష్ణ , ప్రభాకర్ వెంకట్రావు,సిపిఐ మండల కార్యదర్శి ఓట్ల కొండా,మంగళగిరి రామాంజినేయులు ,షేక్ కొండ,నాగేశ్వరరావు సిపిఎం సిపిఐ నాయకులు ,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు .

## బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులునల్లా నాగేంద్ర ప్రసాద్



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 07, ప్రజాపాలన :బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులునల్లా నాగేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు.మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ లో భాగంగా తెలంగాణలోని 4 బొగ్గు బ్లాకులను వేలం వేయాలని నిర్ణయించిందని అన్నారు . వెంటనే ప్రైవేటీకరణ ను విరమించుకుని, సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులను అప్పగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈనెల 9, 10, 11, తేదీలలో సింగరేణి కార్మిక సంఘాలు 12 డిమాండ్లతో 72 గంటల సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సమ్మె కు ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుంది అని అన్నారు.సింగరేణి కార్మికులు అందరూ రైతులను స్ఫూర్తిగా తీసుకొని కేంద్రంపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల రమేష్ - ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు , పల్లికొండ సంజయ్ - ఆమ్ ఆద్మీ పార్టీ యూత్ వింగ్ నాయకులు నాయకులు ఎలువక శ్రీనివాస్, దరిపెల్లి తరుణ్, బెజ్జంకి వినయ్, మదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ఏబీవీపీ నిరుద్యోగ నిరసన దీక్ష



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 7ప్రజాపాలన ప్రతినిధి :ఏబీవీపీ వీరపట్నం విభాగ్,కందుకూరు నగర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,91,126 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిరుద్యోగ నిరసన దీక్షతో నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ.సంజీవ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో ఖాళీగా ఉన్నా 1,91,126 ల ఉద్యోగాలను భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 7సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాల ఊసేలేదు నీళ్లు,నిధులు, నియామకాల కోసం ఉద్యమం చేసి విద్యార్థుల ఆత్మబలిదానాలు చేశారని,రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం టెండర్లపైన ఉన్న శ్రద్ధ ఉద్యోగ నోటిఫికేషన్ల పైన లేదని నిరుద్యోగుల చావులకు కారణమైన రాష్ట్ర ప్రభుత్వంపైనా హైకోర్టు సుమెటివ్ గా కేసు నమోదు చేయాలని,తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని లేని యెడల రానున్న రోజుల్లో అనేక రకాల ఉద్యమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నగరం నుండి శశిధర్ రెడ్డి,పవన్,సందీప్,సాయి ధనరాజ్,కందుకూరు,మాల్,యాచారం, మహేశ్వరం,కడ్తాల్, అమంగల్, తలకొండపల్లి నగరాల నుండి ఏబీవీపీ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులుమరియు మద్దతుగా పూర్వ ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం కరోనా టీకాలు పూర్తికావాలి, ప్రజలు అందరూ సహకరించాలి: ఎంపీడీఓ విజయ్ భాస్కర్ రెడ్డి వైద్య అధికారులు డా వెంకటేష్ డా. శశిధర్



మధిర డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలపరిదిలో గల పిహెచ్సి మాటూరుపేట పిహెచ్సి దెందుకూరు మరియు మధిర ప్రాంతంలో 18౦మరియు సీనియర్ సిటిజన్ లు కరోనా వాక్సిన్ అర్హత గల ప్రజలు మీ ఇంటి ముందుకు మీ వద్దకు పారా మెడికల్ మరియు జిపి సిబ్బంది వస్తున్నారు. కనుక దయ చేసి సహకరించి 2%అ౦% డోస్ మరియు ఇంకా అపోహలు ఉండి మొదటి డోస్ వేయించుకోని వారు తప్పకుండ వేయించు కోవాలని మధిర మండలం ఎంపీడీఓ పిహెచ్సి వైద్య అధికారులు ప్రజలను సహృదయంతో వేడుకొంటున్నాం అని వారు పత్రిక ముఖము గా తెలియజేస్తూన్నారు. జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు ఈ నెలఖరు లోపు నూరు శాతం కరోనా వాక్సిన్ కార్యక్రమం పూర్తి చేసి మధిర మండలం బెస్ట్ మండలం గా పేరు తెచ్చు కోవాలని ఇందుకు అందరూ సహకరించలని కోరుతున్నారుగ్రామాల్లో టీమ్ ల వారీగా ప్రత్యేక డ్రైవ్ మొదలు పెట్టి ఉదయం సాయంత్రం టీకా కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జిపి సిబ్బంది రెవిన్యూ సిబ్బంది %అషెం అనెజూ% సిబ్బంది పాల్గొంటున్నట్లు వారు తెలియచేసినారు.

## కాంగ్రెస్ పూర్వవైభవానికి కార్యకర్తలలే పునాదులు: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



బీరుపూర్, డిసెంబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మాండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన కార్యకర్తలు సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి హాజరై ప్రసంగింస్తు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్ల పని చేసి పూర్వవైభవం తీసుకురావాలని దానికి కార్యకర్తలే పునాదులని జీవన్ రెడ్డి ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ప్రతి గ్రామంలో ఉవ్వెత్తున స్వీకరించే విదంగా కృషి చేయాలని సీనియర్ కార్యకర్తలకు జీవన్ రెడ్డి సూచించారు. తెరాస ప్రభుత్వం రైతులను మోసం చేసిందని వడ్ల సెంటర్లలో వరిదాన్యం పోస్తే నెల రోజులైనా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతే క్యాంపుల పేరుతో టూర్లకు వెళ్లి రిసార్ట్ లలో ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. ఐకేపీ సెంటర్లలను స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అభివృద్ధికి ఆజ్యం పోస్తే వాటిని నిర్వీర్యాం చేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ ఉమ్మడి మండల్ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్ యాదవ్ పార్టీ అధ్యక్షుడు చేరుపూరి శుభాష్ ప్యాక్స్ చైర్మన్ పోల్సాని నవిన్ రావు నారపాక కమలాకర్ జోగిరెడ్డి బదినపల్లి శంకర్ చిర్నేని శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోటి విద్యార్థినికి ఆర్థిక సహాయం సుశీల కళాశాల విద్యార్థులు



మధిర డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయం ఎదుట మెమోరియ ల్ జూనియర్ కళాశాల అధినేత డైరెక్టర్ బూస కోటేశ్వరావు వారి ఆధ్వర్యంలోస్తానిక సుశీల మెమోరియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న తల్లిదండ్రులు లేని లిభూక్యా వాసంతిలి గత నెలలో తన తమ్ముడు డెంగ్యూ జ్వరంతో మరణించి ఒంటరైన విషయం తెలుసుకొని విద్యార్థికి ఆర్థిక సహాయం అందించాలని తోటి విద్యార్థులు విరాళం సేకరించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ రోజు కళాశాల యజమాన్యం చేతుల మీదుగా నగదును విద్యార్థినికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బూసా కోటేశ్వరరావు మట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు తోటి విద్యార్థి కష్టాలను తెలుసుకొని స్పందించి తమ మానవత్వాన్ని చాటినందుకు, ఈ వయస్సు నుంచే సేవా దృక్పథం అలవరుచుకోవడం హర్షించదగిన విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి స్పందించి బూసా కోటేశ్వరరావు గారి తనయుడు బూసా వినీల్ %ఖూూ%తన వంతుగా రూ.10000 /- , మిలినీయం హై స్కూల్ హిందీ టీచర్ %వీణ%.నేహార్ సుల్తానా గారి సోదరులు, సోదరీమనులు %ఐఖదీూ×%రూ. 10000/-, సుశీల మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థుల విరాళం ద్వారా రూ.6000 /-, మిలినీయం హై స్కూల్ విద్యార్థుల విరాళం ద్వారా రూ.10000 /- వెరసి మొత్తంగా రూ. 36000/- విద్యార్థికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థికి భవిష్యత్తులో కూడా అండగా వుంటామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల %ూ.ా% పరుచూరి హరనాథ్, కళాశాల ప్రిన్సిపల్ %వీ%.నరసింహారావు, స్కూల్ ప్రిన్సిపల్ %ూ%.సునీల్ కుమార్, కళాశాల మరియు హై స్కూల్ ఆద్యాపక బృందం పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి: దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్



హైదరాబాద్ 06 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి:భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 65 వ వర్ధంతిని దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణిత, వైస్ చైర్మన్ కౌన్సిలర్ లు , మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి సుమతి, మున్సిపల్ కమీషనర్ ఎ. స్వామి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు.

## అంగన్ వాడి కేంద్రం భవనం తనిఖీ



హైదరాబాద్ 06 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పోసానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరు అయిన అంగన్ వాడి కేంద్రం భవన నిర్మాణం పనిని తనిఖీ చేసిన పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు. ప్రధాన మంత్రి రోజ్‌గార్ ప్రోత్సాహన్ యోజన (పి.ఎమ్.ఆర్.పి.వై.) ప్రణాళిక పథకం కొత్త ఉపాధిని సృష్టించడం కోసం యజమానులను ప్రోత్సహించడానికి రూపొందించబడింది. పుల్కల్ మండలం పోసానిపల్లి గ్రామం లో పి.ఎమ్.ఆర్.పి.వై. పథకం కింద మంజూరైన అంగన్ వాడి కేంద్రం భవన నిర్మాణం పనిని ఆందోల్ డివిజన్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్ ఆద్వర్యంలో సోమవారం నాడు పరిశీలించారు. అంగన్ వాడి భవనం స్లాబ్ స్టీల్ ను తనిఖీ చేయడం జరిగింది. తెచ్చిన ఇసుక స్లాబ్ కు పనికిరాదని ఇసుకను మార్చాలని సంబంధిత కాంట్రాక్టరు కు వివరించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశాలు జారీచేశారు. భవన నిర్మాణం పనిని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కరోనా టీకా తీసుకోవాలి: కౌన్సిలర్ ఎర్రగుంట్ల లక్ష్మి



మధిర డిసెంబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో 21 వ వార్డు ఎర్రగుంట లక్ష్మి కౌన్సిలర్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కరోనా టీకా తీసుకోవాలని 21వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి కోరారు. మంగళవారం వార్డులో కరోనా టీకా నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సోకకుండా ప్రతి ఒక్కరూ టీకా తీసుకోవాలన్నారు. కరోనా టీకా తీసుకోవడం వల్ల ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎర్రగుంట రమేష్ ఏఎన్ఎం పద్మావతి ఆర్పి రత్నకుమారి ఆశ వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

# సినిమా స్కోప్

## వెడ్డింగ్ సీజన్స్ లో సౌత్ హీరోల సూపర్ స్టైలింగ్..!



టాలీవుడ్ హీరోలందరూ స్టైలింగ్ మీద ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారనే సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇండస్ట్రీలో మోడల్స్ కు ఏ మాత్రం తీసిపోని హీరోలు చాలా మందే ఉన్నారు. ఇంకా చెప్పాలంటే మోడలింగ్ లో ఇప్పుడు మన స్టైల్ ఐకాన్స్ అదరగొడుతున్నారు. ముఖ్యంగా కుర్ర హీరోలు.. అందులోనూ దక్షిణాది హీరోలే ఎక్కువగా స్టైలింగ్ స్టేట్మెంట్స్ పాస్ చేస్తున్నారు. యువ హీరోలైన అల్లు శిరీష్ – విజయ్ దేవరకొండ లతో పాటుగా మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ వంటి వారికి సోషల్ మీడియాలో అదిరిపోయే ఫాలోయింగ్ ఉంది. వాళ్ళ స్టైలింగ్ కూడా ఎప్పటికప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. ఇప్పుడు వెడ్డింగ్ సీజన్ నడుస్తుండటంతో ఈ ముగ్గురు హీరోలు తాజాగా స్టైలింగ్ ఐకాన్స్ లా మారిపోయారు. సోషల్ మీడియా వేదికగా తాజాగా బయటికి వచ్చిన వీరి ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. అద్భుతమైన వేషధారణలతో ఆకర్షించే లుక్స్ తో విజయ్ – శిరీష్ – దుల్కర్ ఆకట్టుకుంటున్నారు. అన్ని విషయాల్లో వాళ్ళని అనుసరించే అభిమానులు.. వీరిని చూసి అలాగే రెడీ అవ్వాలని కోరుకుంటూ ఫ్యాషన్ లో స్ఫూర్తిని పొందుతున్నారు. ఇందులో అల్లు శిరీష్ మొత్తం తెలుపులో మెరిసిపోతున్నాడు. ముఖ్యంగా వైట్ చుడీదార్ – దుప్పట్టా కాంబినేషన్లో వేసుకున్న వతెల్లటి షర్వానీ పెళ్లికి పర్ఫెక్ట్ మ్యాచ్ అని చెప్పాలి. ఈ డ్రెస్ లో ఇంకా చాలా ప్రత్యేకతలున్నాయి. డీటైలింగ్ వెళ్తే గోల్డెన్ కఫ్స్.. అలాగే కాలర్స్ కూడా గోల్డ్ లోనే ఉన్నాయి. బ్రౌన్ కలర్ షూస్ తో పెళ్లి కొడుకులా మెరిసిపోతున్నాడు శిరీష్. ఇప్పుడు ఈ అల్లువారబ్బాయి పెళ్లి లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ స్టైల్ లో పెళ్ళికి వెళ్తే కచ్చితంగా అక్కడున్న అమ్మాయిలంతా మమ్మల్నే చూస్తారేమో అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ అంటేనే స్టైల్ ఐకాన్ గా భావిస్తుంటారు. పైగా ఈయన స్పెషల్ డిజైనర్ వేర్ వేసుకుంటే మామూలుగా ఉండదు. ఇప్పుడు వీడీ వైట్ కుర్తా – వైట్ చుడిదార్ కాంబినేషన్లో పింక్ షర్వానీలో అదిరిపోతున్నాడు. ఇది నిజంగా గేమ్ ఛేంజర్ లుక్ లా ఉంది. ఇది కచ్చితంగా ఫ్యాషన్ వరల్డ్ లో సంచలనమే. చాలా మంది ఫ్యాన్స్ కూడా ఈ లుక్ చూసి ఫిదా అయ్యారు. విజయ్ లా స్టైల్ అప్ అవుతున్నారు. యూత్ స్టైల్ ఐకాన్స్ లో మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ కూడా ఉంటారు. ఈయన వేసుకున్న వైట్ కలర్ చుడిదార్ కాంబినేషన్లో ఉన్న మెరూన్ కలర్ షర్వాని అదిరిపోయింది. దానికి గోల్డెన్ బటన్స్ మరింత అందాన్ని తీసుకొచ్చాయి. ఇది కూడా పర్ఫెక్ట్ వెడ్డింగ్ క్యాస్ట్యూమ్. ఈ డ్రెస్ లో ప్రతీ చిన్న డిటైలింగ్ ఆకట్టుకుంటుంది. నీట్ కర్చీఫ్ – గోల్డెన్ బటన్స్ – ఐబాల్స్ అన్నీ అద్భుతంగా కుదిరాయి. రాబోయే పెళ్లిళ్ల సీజన్ లో అల్లు శిరీష్ – విజయ్ దేవరకొండ – దుల్కర్ సల్మాన్ సూపర్ స్టైలింగ్ ట్రెండ్ గా మారుతుందేమో చూడాలి.

## బాబోయ్.. పెళ్లి స్ట్రీమింగ్ హక్కులను...

# 100 కోట్లకు అమ్మేశారు





బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రీనా కైఫ్ మరియు స్టార్ హీరో విక్కీ కౌశల్ ల వివాహాంకు సంబంధించిన అన్ని విషయాలు కూడా చాలా రహస్యంగా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు పెళ్లికి సంబంధించిన ఎలాంటి అప్డేట్ ఫొటో రూపం లో రాలేదు. ముందుగానే పెళ్లికి హాజరు అయ్యే వారికి కండీషన్స్ పెట్టి ఎలాంటి ఫొటోలు మరియు వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దంటూ నివారించారట. పెళ్లి మండపం మొదలుకుని పెళ్లి కొడుకు మరియు పెళ్లి కూతురు ఏ ఒక్కరిని కూడా సెల్ ఫోన్ లో కాని ప్రైవేట్ వ్యక్తులు కెమెరాల్లో కాని షూట్ చేయడానికి అస్సలు వీలు లేదు. ఎలాంటి పిక్స్ కూడా బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్న నేపథ్యంలో ఇంత సీక్రెట్ ఎందుకు అని అంతా అనుకున్నారు. ఇప్పుడు అసలు విషయం వెలుగు లోకి వచ్చింది. బాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ పెళ్లికి సంబంధించిన స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ కి ఈ కొత్త దంపతులు కట్టబెట్టినట్లుగా తెలుస్తోంది. ఆ స్ట్రీమింగ్ హక్కుల విలువ ఏకంగా 100 కోట్లు ఉ ందని అంటున్నారు. వంద కోట్ల కు పెళ్లికి సంబంధించిన ప్రతి ఒక్క తంతు ను ఆ సంస్థ క్యాప్చర్ చేసుకుని స్ట్రీమింగ్ చేయబోతుంది. ఇది ఇండస్ట్రీలో కొత్త తంతు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. పెళ్లి వేడుకను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ జంట ఇలా పెళ్లి వేడుక వీడియో ఫుటేజ్ ను అమ్మేసుకోవడం ను కొందరు తప్పుబడుతుంటే వారి బిజినెస్ మైండ్ కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. రాజస్థాన్ లోని ఒక చిన్న టౌన్ లో అత్యాధునిక హంగులతో కూడిన ఫైవ్ స్టార్ హొటల్ లో ఈ వివాహ వేడుక జరుగుతోంది. అత్యంత ఖరీదైన ఈ పెళ్లి వేడుకలో 200 నుండి 250 మంది అతిథులు హాజరు అవ్వబోతున్నారు. కరోనా నేపథ్యంలో ప్రతి ఒక్కరు మాస్క్ తప్పనిసరి గా ధరించాలని జిల్లా అధికారులు తెలియజేశారు. అంతే కాకుండా ప్రతి ఒక్క గెస్ట్ కూడా రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేసుకుని ఉండాలి. వ్యాక్సినేషన్ కాని వారు మాత్రం వారికి సంబంధించిన కరోనా టెస్ట్ ను చూపించాలని అధికారులు ఆదేశించారు. మొత్తానికి పెళ్లి వేడుక హడావుడి మరియు సందడి మీడియాలో కనిపించక పోవడం అభిమానులకు నిరుత్సాహం కలిగిస్తుంది. సదరు ఓటీటీ వారు ఆ ఫుటేజ్ ను ఎప్పుడు స్ట్రీమింగ్ చేస్తారు అనేది చూడాలి.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ కి సిద్ధమైన "లవ్ స్టోరీ"



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం లవ్ స్టోరీ. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి భారీ విజయం సాధించింది. ఈ చిత్రాన్ని అమిగోస్ క్రియేషన్స్ మరియు శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ల పై నారాయణ్ దాస్ కే నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు లు నిర్మించడం జరిగింది. పవన్ సి హెచ్ సంగీతం అందించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. ప్రస్తుతం ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయింది. వచ్చే ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఈ చిత్రం స్టార్ మా లో ప్రసారం కానుంది. థియేటర్ల లో అదరగొట్టిన ఈ చిత్రం బుల్లితెర పై ఏ విధంగా సందడి చేస్తుందో చూడాలి.

## మల్టీప్లెక్సులను మాస్ థియేటర్లుగా మార్చేసిన 'అఖండ'



'అఖండ' సినిమా చూసిన వాళ్లంతా చాలా కాలం తరువాత మళ్లీ బాలకృష్ణకి తగిన సినిమా పడిందని చెప్పుకుంటున్నారు. బాలకృష్ణ ఇంతవరకూ చేస్తూ వచ్చిన పవర్ఫుల్ పాత్రల వరుసలో అఖండ ముందువరుసలో వచ్చి కూర్చుంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అఘోరగా బాలకృష్ణ తన విశ్వరూపం చూపించారని అంటున్నారు. ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రను పోషించిన శ్రీకాంత్ కు .. పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించిన కాలకేయ ప్రభాకర్ కి కూడా మంచి పేరు వచ్చింది. తాజా ఇంటర్వ్యూలో కాలకేయ ప్రభాకర్ ఈ సినిమాను గురించి మాట్లాడాడు. 'అఖండ' సినిమా ఇంటర్వెల్ కి ఓ 20 నిమిషాల ముందు నుంచి క్లైమాక్స్ వరకూ తల తిప్పనివ్వదు. సాధారణంగా మల్టీప్లెక్స్ కల్చర్ ఎలా ఉంటుందంటే తెరపై ఏదైనా నచ్చిన సీన్ వస్తే డీసెంట్ గా .. సైలెంట్ గా చప్పట్లు కొడతారు. కానీ ఈ సినిమాకి నేను వెళితే అక్కడ మాస్ థియేటర్లో మాదిరిగా ఒకటే ఈలలు .. గోలలు. 'బాహుబలి' తరువాత నాకు మంచి పేరు తీసుకొచ్చిన పాత్ర ఇది. థియేటర్ల దగ్గర జనాలు ఎగబడిపోయి టిక్కెట్లు తీసుకునే సన్నివేశాలను నేను ఈ మధ్యకాలంలో చూడలేదు. చాలా కాలం తరువాత అలాంటి వాతావరణాన్ని ఈ సినిమాకి చూశాను. పబ్లిక్ టాక్ ను చూస్తే .. థియేటర్లో నుంచి బయటికి వచ్చిన వాళ్లలో 99 శాతం మంది బ్లాక్ బస్టర్ హిట్ అనే చెబుతున్నారు. ఇంతమంది నోటి వెంట ఒకటే టాక్ రావడమనేది అంత ఈజీ కాదు. అలాంటి ఈ సినిమాలో ఒక మంచి పాత్ర చేసే అవకాశాలు లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఒక ఆర్టిస్టుగా కాకుండా ఒక సాధారణ ప్రేక్షకుడిగానే ఈ సినిమాను చూశాను. 'జై బాలయ్య .. జై బాలయ్య' అని ఎన్నిసార్లు అరిచానో నాకే తెలియదు. అంతగా కథలో ఇన్వాల్వ్ అయ్యాను. అప్పట్లో 'ప్రేమదేశం' సినిమా వస్తుంటే .. 'ముస్తఫా ముస్తఫా' పాట వస్తుంటే ఆడియన్స్ స్క్రీన్ దగ్గర డాన్స్ చేసేవారు. మళ్లీ ఇంతకాలానికి 'జై జై జై బాలయ్య' పాటకి డాన్స్ చేస్తున్నారు. ఒకసారి బోయపాటి గారు నాకు ఒక మంచి పాత్రను ఇవ్వాలని అనుకున్నారు గానీ కుదరలేదు. తరువాత సినిమాలో చూద్దామని అన్నారు. అలాగే అంటారులే అనుకున్నాను. కానీ ఈ సినిమా కోసం నాకు కాల్ చేసి పిలిపించారు .. పోలీస్ ఆఫీసర్ పాత్ర ఇచ్చారు. ఇంతవరకూ నేను చేస్తూ వచ్చిన పాత్రలకి కొత్తగా ఈ పాత్రలో చూపించారు. ఈ పాత్రకి లభిస్తున్న ఆదరణ చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది" అని చెప్పుకొచ్చాడు.

## పుష్ప ప్రీరిలీజ్ లో సర్ ప్రైజ్ గెస్టులు వీళ్లే



అల్లు అర్జున్ – రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన పుష్ప ది రైజ్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో బన్ని హిందీ మార్కెట్లోకి ప్రవేశిస్తున్నాడు. ఈలోగా ముగ్గురు ప్రముఖ నటీనటులను ఆహ్వానించి ప్రీరిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడు పుష్ప నిర్మాతలు ప్రచార వేదికపైకి సర్ ప్రైజ్ గెస్టులను ఆహ్వానిస్తున్నారని తెలిసింది. ఇందులో మెగాస్టార్ చిరంజీవి– ప్రభాస్– బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ లను ఆహ్వానించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అల్లు అరవింద్ ప్రస్తుతం షాహిద్ కపూర్ తో జెర్సీ చిత్రాన్ని భాగస్వాములతో కలిసి నిర్మిస్తున్నారు. నేచురల్ స్టార్ నాని నటించిన జెర్సీ చిత్రానికి రీమేక్ అన్న సంగతి తెలిసిందే. కాబట్టి అతి త్వరలో జరగనున్న పుష్ప ఈవెంట్ కి రావాల్సిందిగా అరవింద్ షాహిద్ కపూర్ ని ఆహ్వానించినట్లు పుకార్ షికార్ చేస్తోంది. డిసెంబర్ 12న హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. చెన్నై– కొచ్చి– ముంబై సహా దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఈవెంట్ లు చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇదే వార్తను టీమ్ త్వరలో ధృవీకరించనుంది. తెలుగుతో పాటు పుష్ప ది రైజ్ కూడా 17 డిసెంబర్ 2021న హిందీ– తమిళం– కన్నడ– మలయాళంలో విడుదల చేయనున్నారు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989